# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





లోపలి పేజీలో

కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాని కలిసిన రామచంద్ర యాదవ్..!


కడప | సంపుటి:01 | సంచిక:84 | బుధవారం | ఫిబ్రవరి 12, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana


# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు



**-మంత్రులు, అధికారులు అందరూ దృష్టి పెట్టాలి**

**-అపరిష్కృత అర్జీలు లేకుండా చూసుకోండి**

**-అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**

**-మూడు జిల్లాల నుంచే అత్యధిక ఫిర్యాదులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ప్రజల నుంచి అందిన అర్జీలు, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించరాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ ఎస్)పై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై ఆయన మాట్లాడుతూ అర్జీలు ఏవీ కూడా అపరిష్కృతంగా ఉంచకుండా అన్నిటిని పరిష్కరించాలన్నారు. దీనిపైన మంత్రులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రధానంగా రెవెన్యూ విభాగం నుంచి ఎక్కువగా అర్జీలు వచ్చాయని, వాటి పరిష్కార మార్గాలు కనుగొనాలన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో ఆర్థికపరమైనవి, ఆర్థికేతరమైనవి ఎన్ని ఉన్నాయి, వ్యక్తిగత సమస్యలు ఏమున్నాయి అనేది తెలుసుకుని వాటిని పరిష్కరిం చాలన్నారు. కొంతమంది అధికారులు తమ వద్దకొచ్చిన అర్జీని కింది స్థాయి అధికారికో, పై స్థాయి అధికారికో బదిలీ చేసి చేతులు దులిపేసుకుంటున్నారని ఇలాంటి ధోరణిని ఎంత మాత్రం ఉపేక్షించబోమని తెలిపారు.

మిగతా 2లో

## నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించండి

2

-ట్రేసబిలిటీ మరియు సర్టిఫికేషన్ విధానాన్ని పటిష్టంగా అమలు పర్చాలి


-వ్యవసాయ శాఖ ఎక్స్అఫిషియే స్పెషల్ సిఎస్ ను ఆదేశించిన ముఖ్యమంత్రి



## మంత్రి పార్థసారథికి యాదవ సంఘ నాయకుల సత్కారం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపిన యాదవ సంఘ నాయకులు

2



## పార్లమెంటులో 6 కొత్త భాషలకు అనువాద సేవల విస్తరణ

# క్యూఆర్ కోడ్‌తో రేషన్ .. త్వరలోనే డిజిటల్ కార్డులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్ని రకాల ధ్రువపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా సర్వీసులు అందజేయాలన్నదే తమ ఆశయమన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా ఆయన వాట్సప్ గవర్నెన్స్ గురించి మాట్లాడారు. వాట్సప్ గవర్నెన్స్ అనేది ప్రజలకు మనం కల్పిస్తున్న ఒక మంచి వేదికని, దాన్ని మరింత ప్రజోపయోకరంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించి ఆయా శాఖలన్నీ కూడా తమ డేటాను ఆర్టీజీఎస్‌లోని డేటా లేక్‌కు అనుసంధానం చేసి సహకారం అందివ్వాలని కోరారు.

అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే: వాట్సప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చాలా కీలక ప్రక్రియ అన్నారు. అధికారులు తమ శాఖల్లో ఈ దిశగా సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాల న్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంలో అన్ని సేవలు ఆన్‌లైన్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమ న్నారు. రేషన్



కార్డుల మొదలు అన్నీ కూడా ప్రజలకు చాలా సుల భంగా ఆన్‌లైన్‌లోనే అందించే దిశగా దిశగా అడుగులు వేస్తున్నా మన్నారు.

డిజిటల్ రేషన్ కార్డులు: రాబోయే రోజుల్లో పౌరులకు డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని, తద్వారా పౌరులు క్యూఆర్ కోడ్‌తోనే రేషన్ పొందే సదుపాయం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని,

మిగతా 2లో



## మూకదాడి కేసులన్నింటినీ ఢిల్లీ నుండి విచారించలేం : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : దేశంలోని వివిధ రాష్ట్రాలు-వివిధ ప్రాంతాల్లోని మూకదాడులు, హింసాత్మక కేసుల విచారణను ఢిల్లీ నుండి నిర్వహించలేమని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది.

విద్వేషపూరిత నేరాలు, మత హింసను నిరోధించడానికి న్యాయబద్ధంగా దర్యాప్తు చేయాలన్న సుప్రీంకోర్టు 2018 తీర్పులో ఇచ్చిన ఆదేశాలను అనుసరించి.. స్థానిక కోర్టులు, రాష్ట్ర అధికారులను ఆశ్రయించాల్సిందిగా బాధితులకు సూచించింది.

మిగతా 2లో

# ఏఐపై అంతర్జాతీయ కార్యాచరణ అవసరం




ఏఐ యాక్షన్ సదస్సులో ప్రధాని మోదీ

పారిస్:కృత్రిమ మేధస్సుపై అంతర్జాతీయ స్థాయిలో విధివిధానాలు, ప్రమాణాల రూపకల్పన దిశగా ప్రపంచ దేశాలు ఉమ్మడి కృషి చేయాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఏఐ నిర్వహణతో ముడిపడిన నైతిక నియమావళి, ఆ సాంకేతికతతో పొంచి ఉన్న ముప్పులను ఎదుర్కోవడంపై విలువైన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మంగళవారం ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 'ఏఐ యాక్షన్ సదస్సు'కు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి సహ-సారథ్యం వహిస్తూ ప్రధాని మోదీ ప్రసంగించారు. 'ఏఐ' సాంకేతికతను ప్రత్యేకించి గ్లోబల్ సౌత్‌లో ఉన్న దేశాలకు అందేలా చూడాలన్నారు. ఆర్థికంగా, సాంకేతికంగా, నైపుణ్యాలపరంగా, ఇంధనవనరుల పరంగా వెనుకంజలో ఉన్న ఆయా దేశాలకు దన్నుగా నిలవాలని భారత ప్రధాని కోరారు.'మేం (భారత్) సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంలో ఈ కసరత్తు జరుగుతోంది. లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను మా దేశంలోని స్టార్టప్‌లు, పరిశోధకులకు చౌక ధరకు అందిస్తాం. మా దగ్గర ఉన్న విజ్ఞానాన్ని ప్రపంచ శ్రేయస్సు కోసం అందరితో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం' అని మోదీ వెల్లడించారు.

**ఓపెన్ సోర్స్ AI వ్యవస్థలు కావాలి**

మానవజాతి భవిష్యత్ నిర్మాణంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు మోదీ. ప్రస్తుతం యావత్ ప్రపంచం ఏఐ ఉషోదయాన్ని కళ్లారా చూస్తోందని పేర్కొన్నారు. ఈ శతాబ్దంలో మానవ సమాజపు కోడ్‌ను ఏఐ రాస్తోందని కితాబిచ్చారు. 'మిగతా సాంకేతికతల కంటే ఏఐ భిన్నమైంది. అనూహ్య వేగంతో ఇది వికసిస్తోంది. వేగంగా దీన్ని అందరూ అందిపుచ్చుకుంటున్నారు. దేశాల సరిహద్దులతో సంబంధం లేకుండా దీని వినియోగం జరుగుతోంది' అని మోదీ తెలిపారు. ఏఐ వల్ల రాజకీయ, ఆర్థిక, భద్రత, సామాజిక రంగాల్లో పెనుమార్పులు వస్తున్నాయని ప్రధాని చెప్పారు.

'ప్రపంచ ప్రజలకు సంబంధించిన ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల పురోగతికి ఏఐ తోడ్పడుతుంది. ఇందుకోసం ప్రపంచ దేశాలు నిపుణులను, వనరులను సమకూర్చుకోవాలి. దేశాలన్నీ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన ఓపెన్ సోర్స్ ఏఐ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి' అని మోదీ పేర్కొన్నారు. ఏఐ వల్ల సైబర్ సెక్యూరిటీకి విఘాతం కలగకుండా, తప్పుడు సమాచార వ్యాప్తి జరగకుండా,

మిగతా 2లో

ప్రజాభూమి

## ఏఐపై అంతర్జాతీయ కార్యాచరణ అవసరం

మొదటిపేజీ తరువాయి

డీప్ ఫేక్స్‌ను పర్యవేక్షించేలా యంత్రాంగాలను సిద్ధం చేసుకోవాలన్నారు.

ఉద్యోగాలు పోతాయన్న భయం వద్దు

'ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన అక్కర్లేదు. సాంకేతికత వల్ల పనిచేసే తీరులో మార్పు వస్తుంది. కొత్త రకం ఉద్యోగాలు ఏర్పడతాయి. అంతే తప్ప పనిని కోల్పోవడం అనేది జరగదు' అని భారత ప్రధాని వ్యాఖ్యానించారు. ఏఐతో నడవనున్న భవిష్యత్తుకు అనుగుణంగా ప్రజలకు నైపుణ్యాలను నేర్పించడంపై ప్రపంచ దేశాలు శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

అంతకుముందు ప్యారిస్ నగరంలోని విమానాశ్రయంలో భారత ప్రధాని మోదీకి ఫ్రాన్స్ సాయుధ దళాల శాఖ మంత్రి సెబాస్టియన్ లీకోర్ను స్వాగతం పలికారు. ప్రవాస భారతీయులు సైతం అక్కడికి చేరుకుని మోదీకి ఆప్యాయపూర్వక అభివాదాలు చేశారు.

## మంత్రి పార్థసారథికి యాదవ సంఘ నాయకుల సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

నామినేటెడ్ పదవుల్లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం ప్రకటించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి ని కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రొండి కృష్ణ యాదవ్ నేతృత్వంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపి, మంత్రికి చిరు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను గుర్తిస్తూ చేసిన మంచి పని,అది క్యాబినెట్ నిర్ణయంగా ప్రకటించిన రాష్ట్ర మంత్రి ద్వారా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల జన గణన ప్రకటించి, త్వరిత గతిన పూర్తి చేయాలనే తమ వినతిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లవల సిందిగా మంత్రి నీ కోరినట్లు పెద్దిబోయిన తెలిపారు. అలానే యాదవ కార్పోరేషన్ కి 1000 కోట్లు నిధులు తక్షణం విడుదల చేయాలని, రాజధాని ప్రాంతంలో "యాదవ భవన్" నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని పెద్దిబోయిన చెప్పారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వీర్ల శ్రీరాం యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు కొలుసు రాజా యాదవ్, లోయ శివాజీ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ నాయకులు నక్కనబోయిన కాసులు యాదవ్, దాది గోపాల్ యాదవ్, పిన్నిబోయిన ప్రభు కుమార్, ఆర్లపటి సురేష్, గొడ్డటి సత్యనారాయణ, అంగిరేకుల దుర్గా ప్రసాద్, కనపర్తి శేషమ్మ, గుండాల సాంబశివ రావు, సర్ణాల శ్రీను, బోను ప్రసాద్, బోను హరిబాబు, రాచమళ్ళ పర్వతాలు, రాచమళ్ళ ఆంజనేయులు, మద్దిబోయిన సుధీర్, కిలారి నూకరాజు , మల్లి బోయిన శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్‌తో రేషన్ ..

మొదటిపేజీ తరువాయి

ప్రజల సంతృప్తి శాతాలను కూడా వాట్సప్ ద్వారానే మదింపు వేసే అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. అన్ని శాఖలు వాట్సప్ గవర్నెన్స్‌లో ఇంటిగ్రేటెడ్ అవ్వాలన్నారు.

భాగస్వామ్యం, సహకారంతోనే విజయవంతం చేయగలం: ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సప్‌లోనే ఆలయంలో దర్శనం, ఆర్జిత సేవలు పొందడం, వసతి పొందడం, రవాణా అన్నీ కూడా వాట్సప్‌లో అనుసంధానమవ్వాలన్నారు. ఇవన్నీ చేయాలంటే ఆయా శాఖలు తమ ఐటీ విభాగాలను సాంకేతికంగా మెరుగుపరచుకుని తమకు తగిన సహకారం అందివ్వాలని సూచించారు. అందరి భాగస్వామ్యం, సహకారంతోనే దీన్ని విజయవంతం చేయగలుగుతామన్నారు.

## మూకదాడి కేసులన్నింటినీ ఢిల్లీ నుండి విచారించలేం : సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బి.ఆర్.గవై నేతృత్వంలోని ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. మూకదాడుల బాధితులకు 'ఒకేవిధమైన' పరిహారం చెల్లించాలన్న అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది."బాధితులు కేసు – కేసుకి భిన్నంగా ఉంటారు. కొంతమందికి తీవ్రమైన గాయాలు కావచ్చు, మరికొంతమందికి అంత బాధాకరంగా ఉండకపోవచ్చు. ఒకేవిధమైన పరిహారం ఇవ్వాలని ఆదేశించడంతో బాధితులకు అన్యాయం జరుగుతుంది. గాయాల తీవ్రతను అనుసరించి ఆయా రాష్ట్రాలు నష్టపరిహారాన్ని నిర్ణయించాలి" అని జస్టిస్ గవై ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య



ప్రజాభూమి పలాస:

పలాస రైల్వే స్టేషన్ కు ఒక వేటు దూరంలో ఉన్న కాశీబుగ్గ పలాస ఎల్ సి గేట్ వద్ద రైలు కిందపడి మంగళవారం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు రైల్వే గేట్ వేచి ఉన్న సమయంలో గూడ్స్ వేలు వస్తుండగా కొట్టాలపై అడ్డంగా యువకుడు పడుకున్నాడు వాహనదారులు ఎంత కేకలు వేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది దీంతో యువకులు శరీర భాగం రెండు ముక్కలుగా విడిపోయాయి విషయం తెలుసుకున్న జి ఆర్ పి ఎస్ ఐ షరీఫ్ తోటి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

## పలాస ఆర్టీసీ డిపో సందర్శించిన జోనల్ ఇంజనీర్

ప్రజాభూమి పలాస:

పలాస ఆర్టీసీ డిపోలో గత రెండు రోజులుగా డిపో గ్యారేజీకి నిర్వహించారు ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం విజయనగరం డిపోలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ కె శ్రీనివాసరావు పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన డిపోలో ఉన్న మెకానిక్స్ తో మాట్లాడుతూ బస్సులు మార్గమధ్యంలో ఆగకుండా ప్రయాణికులు సంతృప్తి పరమైన ప్రయాణాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు.




# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

మొదటిపేజీ తరువాయి

ప్రజలు అర్జీలు ఇచ్చిన తర్వాత వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆ సమస్యను పరిష్కరించదగ్గదైతే దాన్ని పరిష్కరించాలి లేదా అది పరిష్కారం కాదనే విషయాన్ని ఆ అర్జీ ఇచ్చిన వారిని పిలిచి వివరంగా చెప్పి అవగాహన కల్పించాలన్నారు. ఫిర్యాదులు పరిష్కారం చేయడంలో అవసరమైతే ఆయా శాఖల్లో సంస్కరణలు తీసుకురావాలన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం, చిత్తూరు జిల్లాల నుంచే ఎక్కువ శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, చిత్తూరు జిల్లాల నుంచే అత్యధికంగా అర్జీలు ఉన్నాయి. పల్నాడు, కృష్ణా జిల్లాల నుంచి అతి తక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి కె. విజయానంద్ పీజీఆర్ ఎస్ గ్రీవెన్స్‌పైన ప్రజెంటేషన్ ఇచ్చారు. పీజీఆర్ ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల్లో టాప్ ఫైవ్‌లో ఉన్నవన్నీ కూడా రెవెన్యూ సంబంధిత అర్జీలే ఎక్కువ ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 7,42,301 అర్జీలు వస్తే అందులో 60.7 శాతం పరిష్కారమయ్యాయని, 38.6 శాతం పరిష్కార క్రమంలో ఉన్నాయని, 0.87 శాతం ఫిర్యాదులు సమీక్షించాల్సి ఉందని చెప్పారు. రెవెన్యూలో మ్యుటేషన్లపైనే ఎక్కువగా 94,324 ఫిర్యాదులు వచ్చాయి. తర్వాత సర్వేసెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డులకు సంబంధించి 88,758, రెవెన్యూ రికార్డుల కరెక్షన్‌ల కోసం 71,059, పట్టాదారు పాసుపుస్తకాల కోసం 29,948 అర్జీలు వచ్చాయని చెప్పారు.

# నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించండి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించే నకిలీ విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, వాటి ట్రేసబిలిటీ మరియు సర్టిఫికేషన్ విధానాన్ని పటిష్టంగా అమలు పర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రులు మరియు కార్యదర్శుల సదస్సులో భాగంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి మరియు మిగిలిన రెండు మాసాల్లో అమలుపరచాల్సిన కార్యాచరణ ప్రణాళికలను ఆ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నకిలీ విత్తనాల సమస్య జఠిలంగా మారిందని, వాటి నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందని వ్యవసాయ శాఖ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు రాగా ఆయన తీవ్రంగా స్పందించారు. మర్కెట్ లో నకిలీ విత్తనాలను విక్రయించే వారిని గుర్తించి వారి లైసెన్సు రద్దు చేయడంతో పాటు పెద్ద మొత్తంలో జరిమానాలు విధించాలని దేశించారు. ఈ ఏడాది వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఇప్పటికే నిర్ధేశించుకున్న 20 శాతం వృద్ధి రేటును సాధించే విధంగా ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు గరిష్ట స్థాయిలో ఆదాయం వచ్చే ఉద్యాన వన పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని, దేశ విదేశాల్లో ఇప్పటికే సాగు చేస్తున్న మిక్కిలి శ్రేష్టమైన పంటలను గుర్తించి, ఆయా పంటలను రైతులు సాగుచేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. అదే విధంగా పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ విధానాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు ప్రాధాన్యత రకాలైన ధాన్యాన్నే పడించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు.

ప్రకృతి సేద్యాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ ఆయా ఉత్పత్తులను డోర్ డెలివరీ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు. బిందు సేద్యాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు.మత్స్యకారులు, గొర్రెల పెంపకందారుల జీవనోపాధిని మెరుగు పర్చే విధంగా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించడానికి సిద్దంగా ఉందని, అందుకు అనుగుణంగా కార్యాచర్య ప్రణాళికలను రూపొందించి అమలు పర్చాలని ఆదేశించారు. గొర్రెల పెంపకాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఏప్రిల్ లో మత్స్యకారులకు ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు అదే విధంగా రైతులకు రైతు భరోసా అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పార్లమెంటులో 6 కొత్త భాషలకు అనువాద సేవల విస్తరణ

**లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన**

న్యూఢిల్లీ : బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు.కాగా, 'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది.

అందు వల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు.

అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

'2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు.

మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు.

ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము. ఇన్ని భాషలతో కాకుండా.. మీకు కేవలం సంస్కృతంతోనే ఎందుకు సమస్య వచ్చింది? అని స్పీకర్ మారన్‌ని ప్రశ్నించారు.

# భారత తీరరక్షక దళం మాజీ డైరెక్టర్ జనరల్‌పై సిబిఐ కేసు



న్యూఢిల్లీ : భారత తీరరక్షక దళం (కోస్ట్‌గార్డ్) మాజీ డైరెక్టర్ జనరల్ కె.నటరాజన్‌పై సిబిఐ కేసు నమోదు చేసింది. సీనియర్ అధికారుల వార్షిక రహస్య నివేదిక (ఎసిఆర్), డాసియర్‌లను తారుమారు /మార్పు చేయడం ఆరోపణలపై కె. నటరాజన్ సహా పలువురిపై కేసు నమోదైనట్లు సిబిఐ అధికారులు మంగళవారం తెలిపారు. నేరపూరిత కుట్ర, మోసం, ఫోర్జరీ కేసుల్లో నటరాజన్‌ను నిందితుడిగా పేర్కొన్నారు. నటరాజన్ 2019 జులై 1న కోస్ట్‌గార్డ్ 23వ డైరెక్టర్ జనరల్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.

2021 డిసెంబర్‌లో పదవీవిరమణ పొందారు.తనఎసిఆర్‌లు/డాసియర్‌ల సంఖ్యాపరమైన అంచనాను ఉద్దేశపూర్వకంగా తగ్గించడంతో 2019లో తాను అదనపు డైరెక్టర్ జనరల్‌గా (ఎడిజి)గా ప్రమోషన్ పొందలేకపోయానని ఐజి రాకేష్ పాల్ 2021 జులై 7న రక్షణ శాఖ కార్యదర్శి కార్యాలయానికి తెలిపారు.

పాల్ 2022 ఫిబ్రవరిలో ఎడిజిగా ప్రమోషన్ పొందడంతో పాటు 2023 ఫిబ్రవరిలో డిజిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. 2023 జులైలో 25వ కోస్ట్‌గార్డ్ డిజిగా నియమితులయ్యారు. అయితే పాల్ 59 ఏళ్ల వయస్సులో 2024 ఆగస్ట్ 18న చెన్నైలో మరణించారు.

రాకేష్ పాల్ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని, గత ఏడుసంత్సరాల ఎసిఆర్‌లను పరిశీలించాలని జాయింట్ సెక్రటరీ (సాయుధ దళాలు), జాయింట్ సెక్రటరీ (బిఆర్ఓ అండ్ సెర్)తో కూడిన నిజనిర్ధారణ కమిటీని రక్షణమంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. 2019 సెప్టెంబర్ నుండి ఎడిజి ర్యాంక్‌కు పదోన్నతి కోసం పరిశీలనలో ఉన్న ఐజిలు/ఎడిజిలకు సంబంధించి గత ఏడేళ్ల ఎసిఆర్‌లను పరిశీలించాలని కమిటీని కోరింది.

2019 మరియు 2021లో జరిగిన డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డిపిసి) సమావేశాల్లో ఎడిజి ర్యాంక్ పదోన్నతి కోసం పరిశీలనలో ఉన్న కొన్ని అధికారుల ఎసిఆర్‌లలో అక్రమాలు జరిగాయని కమిటీ నివేదించినట్లు ఎఫ్ఐఆర్ పేర్కొంది. పలువురు అధికారుల ఎసిఆర్‌లు/ డాసియర్‌లలో మార్పులు జరిగాయని, కొంతమంది ఎసిఆర్‌లు కూడా గల్లంతైనట్లు గుర్తించింది.

ఐజి రాకేష్ పాల్‌ను మరో ఇద్దరు అధికారల కంటే తక్కువగా 3వ స్థానంలో ఉంచడంతో .. 2019లో జరిగిన డిపిసిలో ఆయన పదోన్నతి పొందలేకపోయారని కమిటీ తేల్చింది. ఐజి రాకేష్ పాల్ ఎసిఆర్‌లో మార్పులు 2019వ సంవత్సరంలో కోస్ట్‌గార్డ్ డిజి కె.నటరాజన్ హయాంలో జరిగినట్లు ఎఫ్ఐఆర్ పేర్కొంది.

# గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నా




1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం లేదు : సీఎం చంద్రబాబు ట్వీట్

ప్రజాభూమివిశాఖ :

" గిరిజన హక్కుల ప రిర క్షణ కు కట్టుబడి ఉన్నా.. 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం లేదు " అని ఎపి ముఖ్య మంత్రి చంద్రబాబు అన్నారు. 1/70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ... ఆదివాసీ అఖిలపక్ష ప్రజా సంఘాలు నేడు, రేపు రాష్ట్ర మన్యం బంద్‌కు పిలుపునిచ్చాయి. మంగళ వారం తెల్లవారుజాము నుండే మన్యమంతటా నిశ్శబ్దం అలుముకుంది. అన్ని దుకాణాలు, మ్యూజియంలు, వ్యాపారాలు, కార్యాలయాలు మూతపడ్డాయి. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఈ క్రమంలో ... ఎపి సిఎం చంద్రబాబు ట్వీట్ చేశారు." గిరిజ న జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని మేము బలంగా నమ్ముతున్నాము. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మేము నిరంతరం పనిచేస్తున్నాం. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించాము. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నాము. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3 ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యింది. దాని పునరుద్ధరణకు మేము కృషి చేస్తాము. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని... అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నా. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తున్నాము. " అని పేర్కొన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతాం

## కేంద్ర సహకారంతో నవ్యాంధ్ర నిర్మాణం- లోక్ సభ లో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆంధ్రప్రదేశ్ లో గత వైసిపి ప్రభుత్వం అన్ని రంగాలను నిర్లక్ష్యం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో నవ్యాంధ్ర నిర్మాణానికి కృషి చేస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం లోక్ సభ లో బడ్జెట్ పై జరిగిన చర్చలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో మధ్యతరగతి ప్రజలు, రైతాంగానికి మేలు చేసే విధంగా అనేక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు, ముఖ్యంగా 12 లక్షల ఆదాయం వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం శుభ పరిణామన్నారు. దీనివల్ల దేశంలో 6.5 కోట్లమందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. గత ప్రభుత్వం హయంలో ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు కేంద్రం జలజీవన్ మిషన్ ద్వారా రూ 16 వేల కోట్లు మంజూరు చేస్తే, గత వైసిపి ప్రభుత్వం కేవలం 2 వేల కోట్లు ఖర్చు చేసి పథకాన్ని నిర్వీర్యం చేసిందని ఏద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్ ని కలిసి జలజీవన్ మిషన్ పథకం కాలపరిమితి పొడిగించడంతోపాటు అదనపు నిధులు మంజూరు చేయాలని కోరగా కేంద్రం సానుకూలంగా స్పందించిందని గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్య వహిస్తున్న గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపీలో ఒకే రోజు 13, 326 గ్రామసభలు నిర్వహించడంతోపాటు, 30 వేల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించామన్నారు, 974 కి. మీ తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో నౌక నిర్మాణం ఇండస్ట్రీకి అపర అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ కేంద్ర సహకారంతో షిప్ బిల్డింగ్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హాకీ టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లను తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జాతీయ క్రీడ హాకీ పట్ల జిల్లా యువతలో ఆశక్తి, అనురక్తి పెంపోందే రీతిలో డిఎస్ఏ స్టేడియంలో జాతీయ సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను కోరారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి స్థానిక జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానాన్ని సందర్శించి 2024-25 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ క్రీడ అయిన హాకీ పట్ల దక్షిణాది రాష్ట్రాలలో ప్రాచుర్యం, ప్రోత్సాహం కల్పించేందుకు కాకినాడ డిఎస్ఏ మైదానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ ను అభివృద్ధి చేసి, జాతీయ స్థాయి హాకీ పోటీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా తొలిసారిగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ పురుషులు, మహిళల హాకీ టోర్నమెంట్ ను ఈ నెల 15 నుండి 28 వరకూ రెండు వారాల పాటు డిఎస్ఏ మైదానంలో నిర్వహించడం జరుగుతోందని, ఈ పోటీలను క్రీడా సంరంభం, చైతన్యం వెల్లివిరిసేలా నిర్వహించాలని ఆయన టోర్నమెంట్ ఉప కమిటీలను కోరారు. అనంతరం అంశాలవారీగా ఆయా కమిటీలకు అప్పగించిన పనుల పురోగతని ఆయన అధికారులతో సమీక్షించి సూచనలు,ఆదేశాలు జారీ చేసారు. హాకీ టోర్నమెంట్ గురించిన సమాచారంతో పోస్టర్లు ముద్రించి, కాకినాడ నగరంతో బాటు, జిల్లా అంతటా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పోటీలలో పాల్గొనేందుకు విచ్చేసే క్రీడాకారులకు తగు సదుపాయాలతో బస, రవాణా, వారివారి అలవాట్ల కనుగుణమైన ఆహారం ఏర్పాటు చేయాలని రవాణా, బస, ఆహార కమిటీలకు సూచించారు. టోర్నమెంట్ ప్రారంభ, ముగింపు వేడుకలు, ఆదివారాలలో స్థానిక కళారూపాల సాంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించేందుకు హాకీ ఫీల్డ్ కు చేరువలో ఓపెన్ ఎయిర్ ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోటీలను తిలకించేందుకు వచ్చే ప్రజల కొరకు స్టేడియం చేరువలో పార్కింగ్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. రాత్రి పూట కూడా పోటీలను నిర్వహించేందుకు వీలుగా హాకీ ఫీల్డ్ లో లైటింగ్ ఏర్పాట్లు, ప్రేక్షకులు, మీడియా కొరకు గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేడియంలో త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. టోర్నమెంట్ ను మధుర ఘట్టంగాను, తదుపరి నిర్వహించే పోటీలకు మార్గదర్శకంగాను నిలిపి ఉంచేలా ప్రత్యేక సావనీర్ ను ప్రచురించాలని తెలిపారు. ఉపకమీటీలు వాటికి అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వహించి టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ జె.వెంకట్రావు, సిపిఓ పి.త్రినాథ్, డిఎస్డిఏఓ బి.శ్రీనివాసకుమార్, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పెద్దాపురం ఆర్డిఓ కె.శ్రీరమణి, వివిధ ఉపకమిటీల సభ్యులైన అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ఎమ్యూ బలోపేతానికి చర్యలు.

## రాష్ట్ర కార్యదర్శులు గంగాధర్ పద్మ కోశాధికారి పివి మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఏపీఎస్ ఆర్టీసీ కార్మికులు గుర్తింపు సంఘం నేషనల్ మజ్దూర్ యూనియన్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కోశాధికారి పీవీ. మోహన్, రాష్ట్ర కార్యదర్శులు గంగాధర్, పద్మ పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఓ హోం నందు యూనియన్ కాకినాడ డిపో యూనిట్ సమావేశం మంగళవారం సాయంత్రం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎమ్యూ సంఘటిత పోరాటాలు ఫలితంగా ఆర్టీసీ కార్మికులకు బకాయిలలో 25శాతం చెల్లింపులు చేయాలని ఆర్టీసీ ఎండీ ఆదేశించారని యూనియన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మిగిలిన బకాయిలు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో యూనియన్ జిల్లా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఓఅర్. రాంబాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణ రాజు, ఏవి. రావు, ప్రసాద్, కె.గోవింద్, బీవీ చక్రం, అధిక సంఖ్యలో ఆర్టీసీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

## పండిత్ దీన దయాల్ వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ సౌత్ మండలంలో 27 వ వార్డ్ ఇన్చార్జి చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యం లో శక్తికేంద్ర ప్రముక్ బందరు మిఠాయి నెహ్రూ అధ్యక్షతనలో పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌత్ మండల అధ్యక్షుడు చెక్క రమేష్ బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదొడ్డి వీరేంద్ర పాల్గొని నివాళులు అర్పించారు .భారతీయ జనసంఘ్కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్థిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారని,వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన కల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారం అని భావించాడు. స్వాతంత్ర్యానంతర పాశ్చాత్యీకరణ నుండి బయటపడటానికి భారతదేశానికి ఇది అత్యవసరం అని దీన్‌దయాల్ అభిప్రాయపడ్డారు.వారి సూచనలు, సలహాలు భారతీయ జనతా పార్టీకి శిరోధర్యమని వారికి ఘన నివాళులు అర్పించారు ...ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శివ, పూడి బుజ్జి పాటోజు సునీత, సున్నం జలకన్య, నారాయణ లక్ష్మి, నాగమణి ,సునీత ,సత్యవేణి, వాణిశ్రీ, చిప్పాడ సూర్యకుమారి ,పుట్టా సత్యవేణి పాటోజు దత్తు,షావుకారు రమాదేవి కృష్ణవేణి ,అనసూరి రాజేశ్వరి , గౌరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పది పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి..

- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ప్రతి విషయంలోనూ అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- జిల్లాలో 31,231 మంది విద్యార్థులకు 168 పరీక్షా కేంద్రాలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పదో తరగతి పరీక్షల నిర్వహణపై పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, రవాణా, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి పరీక్షలకు రెగ్యులర్, ఓపెన్ స్కూల్ కలిపి మొత్తం 31,231 మంది హాజరుకానున్నారని, వీరిలో బాలురు 14,212 మంది కాగా బాలికలు 17,019 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో 168 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని.. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతాయన్నారు. 25 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని.. అదేవిధంగా 336 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, అయిదు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 12 మంది రూట్ అధికారులు, మరో 12 మంది సహాయ రూట్ అధికారులను నియమించాలన్నారు. మొత్తం 1,848 మంది ఇన్విజిలేటర్లు సేవలందించనున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, ఏవిధమైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా చూడాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుండి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్‌కు పంపేవరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఆర్టీసీ సర్వీసులను రీషెడ్యూల్ చేయాలని ప్రజా రవాణా అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ, మునిసిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టరు లక్ష్మీశ అధికారులకు సూచించారు.సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆర్‌టీవో ఆర్.ప్రవీణ్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆధార్ అప్‌డేట్‌కు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టండి..- శిశు ఆధార్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలి

- ఆసుపత్రుల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలి
- ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అయిదేళ్లకు పైబడిన పాఠశాల విద్యార్థులు, 15 ఏళ్లకు పైబడిన ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ కళాశాలల విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ చేయించాల్సి ఉంటుందని, ఇందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ (డీఎల్ఏఎంసీ) సమావేశం జరిగింది. రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు సమావేశంలో నేరుగా పాల్గొనగా యూఐడీఏఐ రీజనల్ కార్యాలయ అసిస్టెంట్ మేనేజర్ జి.గిరిధర్ వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లాలో ఆధార్ నమోదు స్థితిగతులు, ఆధార్ కేంద్రాల పనితీరు, ఆధార్ నమోదుకు ధ్రువీకరణ పెండెన్సీ, శిశు ఆధార్ తదితరాలపై చర్చించారు. అయిదేళ్లకు పైబడిన, 15 ఏళ్లకు పైబడిన విద్యార్థులు ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ చేయించుకోవడం వల్ల భవిష్యత్తులో నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలకు హాజరైన సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు. మ్యాన్యువల్ రెసిడెన్స్ సర్టిఫికేట్‌కాకుండా ఇంటిగ్రేటెడ్ /జనన/ కమ్యూనిటీ/నేటివిటీ సర్టిఫికేట్ ద్వారా ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. ఈ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలో పుట్టిన వెంటనే ఆధార్ రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకోవాలని.. ఈ విషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఆసుపత్రుల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ సర్టిఫికేట్ అవసరం కాబట్టి త్వరితగతిన సర్టిఫికెట్ జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. బర్త్ సర్టిఫికేట్ లేని చిన్నారులను గుర్తించి, బర్త్ రిజిస్ట్రేషన్ చేయించుకునేలా అంగన్వాడీ కార్యకర్తలు కృషిచేయాల న్నారు. వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, గ్రామ, వార్డు సచివాలయాల అధికారులు పారదర్శక, దోషరహిత ఆధార్ విషయంలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో జిల్లాస్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ కన్వీనర్, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీసీపీ కేజీవీ సరిత, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఎల్‌డీఎం కె.ప్రియాంకవిజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# యువతా.. దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే..- రహదారి భద్రత అందరి బాధ్యతగా గుర్తించి ముందడుగు వేయాలి

- ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- భద్రమైన సమాజానికి సురక్షిత రహదారులు కీలకం
- రహదారి భద్రత మాసోత్సవాల్లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ భద్రమైన సమాజం దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

మంగళవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (జనవరి 16- ఫిబ్రవరి 15) సందర్భంగా ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం-ఈట్ స్ట్రీట్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, అధికారులు తదితరులతో కలిసి రహదారి భద్రత వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాకథాన్ బెంజ్ సర్కిల్ వరకు సాగింది.కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాకారానికి రహదారి భద్రత కూడా అత్యంత ముఖ్యమని, యువతతో పాటు ప్రతిఒక్కరూ రహదారులను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరముందన్నారు. గతేడాది ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే రోడ్డు ప్రమాదాల వల్ల 400 మందికి పైగా మరణించారంటే మన రహదారుల భద్రతపై ప్రతిఒక్కరూ ఆలోచించాల్సిన అవసరముందన్నారు . కేవలం వాహనాలను నడిపే వారు మాత్రమే కాకుండా దాదాపు 50 శాతం మరణాలు పాదచారులకు సంబంధించినవేనని వివరించారు. మనం రహదారులను సురక్షితంగా ఉపయోగించుకుంటే మనల్ని చూసి మిగిలినవారూ అదే దారిలో పయనిస్తారన్నారు. లైసెన్సు లేకుండా, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం సరికాదని.. మన భద్రత కోసమే వాటిని తప్పనిసరిగా ఉపయోగించాలనే విషయాన్ని గుర్తించాలన్నారు.

ఇంతగా అవగాహన కల్పిస్తున్నా బాధ్యత మరిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను కూడా పకడ్బందీ అమలుచేస్తున్నామని.. రహదారి భద్రత దిశగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగమవుతున్న వివిధ శాఖల అధికారులు, ఎన్‌జీవోలు, ప్రైవేటు సంస్థలకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**అంతే భద్రంగా ఇంటికెళ్లాలి: వీఎంసీ ధ్యానచంద్ర హెచ్‌ఎం**

ఇంటి నుంచి ఎంత భద్రంగా బయటికి వచ్చామో అంతే భద్రంగా ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలంటే ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర అన్నారు. రహదారి భద్రతకు ఇంజనీరింగ్ పరంగా వివిధ చర్యలు తీసుకుంటున్నామని.. వీటికి తోడు ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ధ్యానచంద్ర కోరారు. డీటీసీ ఎ.మోహన్ మాట్లాడుతూ ప్రమాదం జరిగాక బాధపడేకంటే, జరక్కుండా జాగ్రత్తపడటం అత్యుత్తమమని, రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రవాణా, రహదారులు-భవనాలు, పోలీస్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు రహదారి భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదచారులు కూడా ఎక్కడపడితే అక్కడ రోడ్డును దాటకుంటా ట్రాఫిక్ సూచనలు పాటించాలని సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న విషయాలను జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని డీటీసీ మోహన్ అన్నారు.

కార్యక్రమంలో ఏపీఎన్‌జీజీవో నేతలు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు రహదారి భద్రత నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. సరైన అవగాహన ఏర్పరచుకొని రహదారి భద్రత ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆచరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో కీలక భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబుతో పాటు డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎ.ఉదయ శివప్రసాద్, వై.నాగేశ్వరరావు, కె.శివరామగౌడ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పీబీ సిద్ధార్థ, కేబీఎన్, శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల, ఎస్ఆర్ఆర్-సీవీఆర్ డిగ్రీ కళాశాల తదితర విద్యాసంస్థల విద్యార్థులు, రవాణా శాఖ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల సేకరణలో ఎటువంటి జాప్యం ఉండరాదు

## కమిషనర్ ధ్యాన చంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



వ్యర్థాల సేకరణలో ఎటువంటి జాప్యం ఉండరాదని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా శిఖామణి సెంటర్, బడవపేట, వుడ్ పేట, గుణదల ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యర్థాలను కచ్చితంగా సేకరించాలని, రోడ్డుపైన ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు ట్రాక్టర్లలో గార్బజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లకు తరలించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. నగరంలో ఉన్న అన్ని మరుగుదొడ్లను మరమ్మతులు చేయించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, మరుగుదొడ్లలో నీటి సరఫరా, బకెట్లు తదితర సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని వాటర్ ట్యాంక్ వద్ద నమ్మ టాయిలెట్లను పరిశీలించి అధికారులను ఆదేశించారు.అంగరంగ వైభవంగా జరుగుతున్న గుణదల మేరీమాత ఉత్సవాలలో విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పిస్తున్న సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని నిరంతరం పారిశుధ్య నిర్వహణ, అధికారుల పర్యవేక్షణలో జరగాలని త్రాగునీటి సరఫరాలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి సామ్రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కె.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఅతిథి ఉపన్యాసం

ప్రజా భూమి,కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో " గెస్ట్ లెక్చర్ " కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కామవరపుకోటకు చెందిన అమెరికాలో గల వర్జీనియా కామన్ వెల్త్ యూనివర్సిటీ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ తూముపాటి ప్రశాంత్ మాట్లాడుతూ మెడిసిన్ తయారీ ప్రక్రియలో రసాయన శాస్త్రం పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులందరూ కలిసి శాస్త్రవేత్త యువ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ టి ప్రశాంత్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ.క్యూ.ఎ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, ఉమ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడుగా ఉండే పార్టీ జనసేన -పోలవరం శాసనసభ్యులు చిర్రి. బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే జనసేన ప్రధాన లక్ష్యం అని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి ఉమాదేవి అబ్బాయి , అగ్ని ప్రమాదం కారణంగా శరీర భాగాలు కాలడంతో వారిని వారి కుటుంబ సభ్యులు పరామర్శించడానికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం -పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు . బాధితుడని పరామర్శించి, ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి జనసేన పార్టీ నుంచి భరోసా కల్పిస్తూ , పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమునుగు రవి ,అశ్వరావుపేటమాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వరావు , జనసేన పార్టీ ఇంచార్జ్ దేగల రాము , జీలుగుమిల్లి మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, కార్యకర్తలు , నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కూటమి పేరబత్తుల రాజశేఖరంకి ఘనవిజయం చేకూర్చడమే మన లక్ష్యం

ప్రజాభూమి, కామవరపుకోట




ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని కాంక్షిస్తూ చేస్తున్న కృషి అభినందనీయమని నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్టీసీ జోన్ 1 చైర్మన్ దున్నుదొర పేర్కొన్నారు చింతలపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గం అంతా ఒక విధాన రూపకల్పన చేసి ఓటర్లు గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసిన విధానం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. పేరాబత్తుల గెలుపు తధ్యం అని, అఖండ మెజారిటీ మన ముందున్న లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఇదే స్ఫూర్తి, ఉత్సాహాన్ని కొనసాగించాలని ఆయన కోరారు.నామినేషన్ ప్రక్రియకు పెద్ద ఎత్తున తరలివచ్చిన నాలుగు మండలాల కేడర్ను చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభినందించారు.సమావేశంలో నియోజవర్గ మాజీ ఇంచార్జ్ ముత్తారెడ్డి బిజెపి నాయకులు టీ నారాయణ ప్రసాద్ జనసేన నాయకులు మధుబాబు పట్టణ నాయకులు ధర్మరాజు శ్రీనివాసరావు సత్తిబాబు అప్పారావు రామారావు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రహణం పట్టిన పట్టెనపాలెం బ్రిడ్జి నిర్మాణం

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్.

ప్రజాభూమి.బుట్టాయగూడెం



బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం మండలాల సరిహద్దులో ఉన్న పట్టెనపాలెం బ్రిడ్జి నిర్మాణానికి గ్రహణం పట్టిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ అన్నారు. నిర్మాణం ఆగిపోయిన పట్టెనపాలెం బ్రిడ్జిని మంగళవారం ఫ్రాన్సిస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ పట్టిన పాలెం బ్రిడ్జి నిర్మాణం సుమారు 20 ఏళ్ళ క్రితం ప్రారంభమై, ఇప్పటికీ పూర్తి కాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కొన్నేళ్ల క్రితం ఈ వాగుకు వచ్చిన వరద కారణంగా దాదాపు 24 మంది చనిపోవడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాబోయే బడ్జెట్లో నిధులు కేటాయించి, వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతలపూడి ఎమ్మెల్యే,పోలవరం ఎమ్మెల్యే సంయుక్తంగా ఈ బ్రిడ్జిపై శ్రద్ధ తీసుకొని, నిర్మాణం పూర్తి చేయాలని దళిత, గిరిజన సంఘాలు రైతు సంఘాలు కోరుకుంటున్నట్లు చెప్పారు. జంగారెడ్డిగూడెం నుండి రెడ్డిగణపవరం పోయే బస్సు నడవక గత పది సంవత్సరములుగా గణపవరం హై స్కూల్ కి వెళ్లే ఈ ప్రాంత విద్యార్థులు డ్రాప్ అవుట్సుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యచంద్రం, సత్యనారాయణ, శంకరు, పాల్గొన్నారు.

## 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయండి

### కుక్కునూరులో మన్యం బంద్ సంపూర్ణంగా విజయవంతం

ప్రజాభూమి కుక్కునూరు



రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ 1/ 70 చట్ట సవరణ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ 1/ 70 చట్టం పరిరక్షణకు ఫిబ్రవరి 11 12 తేదీల్లో 48 గంటల పాటు జరిగే రాష్ట్ర ఏజెన్సీ బంద్ మొదటి రోజు వర్తక వ్యాపార సంస్థలు ప్రభుత్వ ప్రవేట్ విద్యాసంస్థలు కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేసి బందుకు మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా అఖిలపక్ష గిరిజన సంఘం ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ విశాఖలో పారిశ్రామికవేతల సమావేశంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం ఆటంకంగా ఉందని సవరించడానికి అధికారులు లోతైన అధ్యాయం చేయాలని పిలుపుపై రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘాలు రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేసి రెండు రోజులు బందుకు పిలుపునిచ్చింది ఆదివాసి భూములకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టాన్ని సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాన్ని అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ బంద్ సిపిఎం, సిఐటియు సిపిఐ కాంగ్రెస్ మాస్ లైన్ ప్రజాపంద తమ మద్దతు తెలియజేశారు ఈ బందులో ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు కార్యదర్శి శ్యామల లక్ష్మణరావు పట్ల లక్ష్మయ్య గిరిజన సమాఖ్య అధ్యక్షులు వర్సా పాపారావు గిరిజన సంఘం నాయకులు వర్సా నాగేశ్వరరావు సిపిఎం జిల్లా నాయకులు ఎర్రం శెట్టి నాగేంద్రరావు సిఐటియు మండల కార్యదర్శి సాయి కిరణ్ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల నాయకులు వెంకట్రావు కన్నయ్య లక్ష్మయ్య పిసా కమిటీ చైర్మన్ వెంకటేష్ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానాలకు నిరసనగా బంద్ సంపూర్ణం

ప్రజా భూమి, జీలుగుమిల్లి





ఏజెన్సీ ప్రాంతపు ప్రజలను ఆదివాసీలను అనగదొక్కే ప్రయత్నంలో భాగంగా స్పీకర్ వ్యాఖ్యానించారని ఆదివాసి సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు రాస్తారోకో నిర్వహించారు.ఫిబ్రవరి 11. 12 తేదీలలో బంద్ నిర్వహించాలని వామపక్ష పార్టీలు ప్రజాసంఘాలు ఆదివాసి సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మొదటి రోజు జీలుగుమిల్లి మండల కేంద్రం మరియు వివిధ గ్రామాలలో మన్యం బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి మండల కేంద్రంలో వ్యాపార సము దాయాలు , ప్రభుత్వ కార్యాలయాలు , విద్యాసంస్థలు , వివిధ చిన్న చిన్న వ్యాపార వర్గాలు బంద్ కు స్వచ్ఛందంగా సహకరించారు. మూడు రోడ్ల కూడలిలో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడిన వ్యాఖ్యానాలకు నిరసనగా ఆందోళన నిర్వహించారు. వామపక్ష పార్టీల ప్రజా సంఘాలు అయినా ఆదివాసి గిరిజన సంఘం, అఖిలభారత ఆదివాసి వేదిక, ( ఏ ఐ టి ఎఫ్). అఖిలభారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కే ఎం ఎస్) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు,) ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్. ) భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టీ యు ) సెంట్రల్ ఇండియా ఆఫ్ ట్రేడ్ యూనియన్ ( సి ఐ టి యు) తదితర ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో మొదటి రోజు బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. ఈ బంద్ ను ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు సరియం రామ్మోహన్ , తెల్లం దుర్గారావు లు మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివాసి సమాజాన్ని ఆదివాసి ప్రాంతాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన కాలంలోనే 1917 లోనే భూమి బదలాయింపు నిషేధ చట్టం వచ్చిందన్నారు అనంతరం 1956లో ఆదివాసి గిరిజన చట్టాలలో మరింత పటిష్టపరిచారన్నారు. 1970లో ఆదివాసి గిరిజన చట్టం లో అమెండ్మెంట్ చేశారని అన్నారు . ఈ గిరిజన చట్టాలను కాపాడవలసిన ప్రభుత్వాలే రాజ్యాంగ బద్ధమైన శాసనసభ స్పీకర్ గా ఉండి గిరిజన సమాజాన్ని గిరిజన ప్రాంతాన్ని అవహేళన చేస్తూ వన్ ఆఫ్ సెవెంటీ చట్టాన్ని సరాలించాలని లేకపోతే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి నోచుకోదని టూరిజం ఇన్వెస్టర్ల మీటింగ్లో మాట్లాడడం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు. ఇప్పటికైనా శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెంటనే ఆదివాసి సమాజానికి క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని వారు అన్నారు. ఈరోజు బంద్ మండల వ్యాప్తంగా సంపూర్ణగా నిర్వహించారు 12వ తేదీన జరిగే బంద్ ను కూడా విజయవంతం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు , ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఈ భూషణం, కట్టం నాగేశ్వరరావు, సీతారామయ్య, కొండలరావు తదితరులు నాయకత్వం వహించారు , ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

## వేలేరుపాడు లో రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం

**1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**
**రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి గిరిజన ప్రజానీకానికి వెంటనే క్షమాపణ చెప్పాలి**
**గిరిజన సంఘాలు డిమాండ్**

ప్రజాభూమి, వేలేరుపాడు





వేలేరుపాడు మండలం లో 1/70 పరిరక్షణకు రాష్ట్ర అఖిలపక్ష ప్రజా సంఘాల పిలుపులో భాగంగా బంద్ గ్రామస్థాయిలో సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా వేలేరుపాడు మండల కేంద్రం నుండి మేడేపల్లి వరకు బైక్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సభ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్య దర్శి ధర్ముల రమేష్ అధ్యక్షతన వహించారు, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ్య, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గా రావు, ఆదివాసి మహాసభ మండల అధ్యక్షులు మొటకు రాంబాబు, జీఎస్పీ మండల అధ్యక్షులు బంధం ప్రసాద్ లు మాట్లాడుతూ ,ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం ఉన్న ఆదివాసిల భూములు ఇప్పటికే అన్యాక్రాంతం అయినాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల అసమర్థత తోటి నేడు అక్రమ కట్టడాలు విచ్చలవిడిగ వెలుస్తున్నాయని విమర్శించారు. ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే భవిష్యత్ లో ఆదివాసీలకు రక్షణగా ఉండేటటువంటి చట్టాలను నిర్వీర్యం చేసే దానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆదివాసి సమాజం భావిస్తుందని అన్నారు. దానికి కొనసాగిం పుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గిరిజనే ంతారుల కూడ గిరిజన సంక్షేమ సంఘాలు పెట్టాలని వారికి సూచించడం చూస్తుంటే, ఆదివాసీలకు అండగా ఉండాల్సిన వారే ఈ రకమైన టువంటి వ్యాఖ్యలు చేయటం విడ్డూరంగా ఉందని ఏద్దేవా చేశారు. ఆదివాసి చట్టాలు జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బంద్కు సహకరించిన వ్యాపార వాణిజ్య, సంస్థలకు, స్కూల్స్ కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేసి సహకరించి నందుకు అఖిలపక్ష ప్రజాసం ఘాల తరఫున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం, సిపిఐ, పార్టీలు పాల్గొని మద్దతు తెలిపాయి. సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, సిపిఎం మండల నాయకులు కారం వెంకట రావు, రామవరం సర్పంచి, పిట్టా ప్రసాద్, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు, పూసం రాంబాబు, కరటం ప్రకాష్, గిరిజన సమైక్య నాయకులు కట్టం వెంకటేష్, కంగల గంగరాజు, జీఎస్పీ నాయకులు మిరియాల శ్రీను పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.**

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమానికి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు స్పష్టం చేశారు. మండలంలోని బుసరాజుపల్లి నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో బొరగం మాట్లాడుతు కూటమి ప్రభుత్వం గిరిజనులకు అనుకూలంగా 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తుందని, దీనిలో ఎటువంటి అనుమానాలకు తావు లేదని అన్నారు. గిరిజనుల రక్షణకు, సంక్షేమానికి, అభివృద్ధికి రూపొందించిన అన్ని చట్టాలను పటిష్టంగా అమలు చేస్తుందని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తా యని, గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాయని చెప్పారు. , జీవో నెంబర్ 3 ని పటిష్టంగా అమలు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని , జీవో నెంబర్ 3 ని కొట్టివేస్తే వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి,కనీసం కౌటర్ కూడా దాఖలు కూడా చేయలేదని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 3 రద్దుచేసి ఇప్పుడు వామపక్షాలతో కలిసి మద్దతు తెలపడం సిగ్గుమాలిన పని అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ కొద్దిపాటి కాలంలోనే గిరిజన ప్రాంతంలో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు. గిరిజన సంక్షేమానికి, అభివృద్ధికి ఉన్న చట్టాలను మరింత పటిష్టంగా అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ఎస్ టి సెల్ ప్రెసిడెంట్ మడకం రామకృష్ణ, నియోజవర్గం ఎస్ టి సెల్ ఉపాధ్యక్షులు తెల్లం వెంకటేశ్వరరావు, పైదా వసంతరావు, వంక సూరిబాబు, బడిశా ముత్యాలరావు, కుంజం శ్రీను, మానికిల. శ్రీను, మనెల్లి బాలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మన్యం బంద్ మొదటిరోజు ప్రశాంతం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రాష్ట్ర శాసనసభాపతి, చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివాసి చట్టాల పట్ల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా . సిపిఎం, సిపిఐ ఎం ఎల్ . న్యూడెమోక్రసీ పార్టీ, ఆదివాసి సంఘాలు, ప్రజా సంఘాలు తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్ మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 11,12, (48 గంటలు) తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే బంద్ లో భాగంగా బుట్టాయిగూడెం మండల కేంద్రంలో మంగళవారం బంద్, నిర్వహించారు. ఈ బంద్ లో పాల్గొన్న నాయకులు తెల్లం రామకృష్ణ, కారం రాఘవ, తదితరులు మాట్లాడుతూ, విశాఖలో పారిశ్రామికవేత్తల సమావేశంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉన్నదని, ఈ చట్టాన్ని సవరణ చేస్తే, ఆదివాసి ప్రాంతంలో టూరిజం అభివృద్ధి జరిగి, పార్కులు, హెూటళ్ళు, రెస్టారెంట్లు అభివృద్ధి సాధిస్తాయని, వీటికి పెట్టుబడులు పెట్టాలంటే 1/70 చట్టాన్ని సవరించాలని శాసనసభ స్పీకర్ మాట్లాడటం సరికాదని ధ్వజమెత్తారు. 1970లో వేలాది మంది ఆదివాసుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఆదివాసీల అభివృద్ధి కోసం 1/70 చట్టం సాధించామని గుర్తు చేశారుఏజెన్సీ చట్టాలపై అవగాహన లేని అయ్యన్నపాత్రుడు, కార్పొరేట్ సంస్థల కోసం, ఏజెన్సీ చట్టాల జోలికి వస్తే ఆదివాసులు చూస్తూ ఉండరని, తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఎన్నికలకు ముందు అరకు ఎన్నికల సభలో చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 3 చట్టబద్ధత చేస్తానని, మాట ఇచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఆ ఊసే లేదని, ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని జీవో నెంబర్ త్రీ నీ వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. రెండు రోజుల బంద్ లో మొదటి రోజు బంద్ విజయవంతం అయిందని, ఈ బంద్ కు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి, గిరిజన సంఘం మండల కార్యదర్శి పోలోజు నాగేశ్వరరావు, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ నాయకుడు తగరం బాబురావు, పీడిఎస్ యు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బన్నె వినోద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు టి.ముత్యాలమ్మ, వెంకటేష్, సత్యనారాయణ, సిహెచ్ దుర్గ ప్రసాద్, బుల్లెమ్మ, శ్రీదేవి పోచమ్మ, వీరమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి లో గుండెకు భరోసా అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి చింతూరు



గుండె వ్యాధుల పై ప్రజలకు మరియు ఆశ వర్కర్స్ కి డా. సాయి కిషోర్ రెడ్డి (ఫిజీసియన్) అవగాహన కల్పించడం జరిగింది గుండెకు సంబంధించిన ఇబ్బంది ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కి రావాలని సూపరింటెండెంట్ డా. ఎం వి.కోటిరెడ్డి తెలిపారు. గుండె నొప్పి వచ్చినప్పుడు తీసుకోవలసి జాగ్రత్తలు, అలాగే తక్షణమే అందించే వైద్య సేవలపై ఆయన రోగులకు, ప్రజలకు మరియు ఆశ వర్కర్స్ కి అవగాహన కల్పించారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్టెమి పేరుతో ప్రభుత్వ ఆసుపత్రు లలో గుండె నొప్పి వచ్చిన వారికి గంట వ్యవధి లో అందించే రూ. నలభై ఐదు వేల విలువైన ఇంజక్షన్ ను చింతూరు ఆసుపత్రిలో అందుబాటులో కి ఉంటుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ సమాచారాన్ని ప్రతీ ఒక్కరూ మీ మీ గ్రామస్తులకు కూడ తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు డా సాయి కిషోర్ రెడ్డి ( ఫిజిసియన్ ), డా శశికళ ( గైనకాలజిస్ట్ ) డా శ్రీ హర్ష ( పెడియాట్రీషియన్ ) డా స్పందన, కుమారి (హెడ్ నర్స్) , ఆశ వర్కర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాభూమి
కాకినాడ

## డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్విరామం గా సాగుతున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ రోజు కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై జనసైనికులు తో కలిసి పేదలకు అన్నం వడ్డించారు.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 400 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు ,గోన శివ,అడబాల వీరబాబు, . కనకరాజు,మల్లేపలి గణేష్,కొలమూరి భద్రరావు, రేవూరి శ్రీను, బచ్చుల రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ మూడో బెటాలియన్ కమాండెంట్

### బాధ్యతలు చేపట్టిన ఎం నాగేంద్ర రావు



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

విజయవాడ ఆక్టోపస్ నుంచి బదిలీపై కాకినాడ ఏపీఎస్పీ థర్డ్ బెటాలియన్ కమాండెంట్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.నాగేంద్రరావు మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎర్రవరంలో పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ 84వ వర్ధంతి.





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో మెరక వీధి రామాలయం వద్ద భారతీయ జన సంఘ్ పార్టీ పూర్వ అధ్యక్షులు. మరియు బిజెపి పార్టీ సిద్ధాంత కర్త ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తితో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ యొక్క 84 వ వర్ధంతిని పురస్కరించుకుని బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షతన భారతీయ జనసంఘ్కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని అట్టడుగున బలహీన వర్గాల పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారని,వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన కల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారం అని భావించాడు. భారతదేశం ఒక స్వతంత్ర, స్వాలంబన దేశంగా ఉండాలని భావించేవారు వ్యక్తివాదం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారతదేశం ఆధారపడ కూడదని పేర్కొన్నారని స్వాతంత్ర్యానంతర పాశ్చాత్యీకరణ నుండి బయటపడటానికి భారతదేశానికి ఇది అత్యవసరం అని దీన్‌దయాల్ అభిప్రాయపడ్డారని వారి సూచనలు, సలహాలు భారతీయ జనతా పార్టీకి శిరోధర్యమని ఏలేశ్వరం రూరల్ మండలం పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజా అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఈ ఏలేశ్వరం రూరల్ మండల యువమోర్చా అధ్యక్షుడు గరిక నాగు పూర్వఉపాధ్యక్షుడు గొడుగు నల్లబ్బాయి బండారు సూర్యనారాయణ మలిరెడ్డి సూర్యచంద్ర కొల్లుమల్ల వీర రాఘవులు మలిరెడ్డి నారాయణరావు పెనుపోతుల సత్తిబాబు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృవర్ధంతి పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు.

### మాస్ కంప్యూటర్స్ అధినేత అడపా దుర్గారావు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక మార్స్ కంప్యూటర్స్ అధినేత అడపా దుర్గారావు మాతృమూర్తి 8 వ వర్ధంతి పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు మంగళవారం చేశారు. దుర్గారావు తల్లి జ్ఞాపకార్థం పట్టణంలో బాలికలు , బాలల వసతి గృహంలో విద్యార్థులకు చాపలు పంపిణీ చేశారు. లింగంపర్తి గ్రామానికి చెందిన విశ్వహిందూ పరిషత్ ప్రచారకర్త వీర భద్రరావు అప్పలరాజు దంపతుల కుటుంబానికి 25 కేజీల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరాడ రాజు, హాస్టల్ వారెన్స్ సిద్ధాంతపు నూకరాజు, పోతుబంది దేవతయ్య, ఉడతల రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపురం గ్రామంలో గ్యాస్ బండ లీకై అగ్నిప్రమాదం

ప్రజా భూమి జగ్గంపేట





కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో కాపవరపు దుర్గారావు కు చెందిన ఇంటిలో మంగళవారం ఉదయం 5:30 నుంచి 6 గంటల మధ్య ప్రాంతంలో గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించడంతో గృహ పకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఉదయం టీ పెట్టేందుకు స్టవ్ వెలిగించగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ వద్ద నుంచి అధిక స్థాయిలో గ్యాస్ లీక్ అయి మంటలు అంటుకున్నట్లు బాధితులు తెలిపారు. దీంతో దుర్గారావు చెయ్యి కాలిపోగా, వంటశాలలోని ఫ్రిడ్జ్, సెల్ఫోన్లో, ఇతర వంట సామాగ్రి మొత్తం పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అదే సమయంలో మంటలు ఆర్పేందుకు వచ్చిన తన భార్య భవాని కి సైతం చేరకుని నిప్పు అంటుకోవడంతో స్థానికులు హుటాహుటన వచ్చి మంటలు అదుపు చేశారు సకాలంలో స్థానికులు మంటలు అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది.అయితే ఇటీవల కొన్నిచోట్ల గ్యాస్ బండలు లీకై మంటలు రావడం జరుగుతుందని దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరారు... అదేవిధంగా ప్రభుత్వ పరంగా వారిని ఆదుకోవాల్సిందిగా కోరారు...

## చందుర్తి గ్రామంలో బీసీ ఎస్సీలకు అందరికీ పట్టాలి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



చందుర్తి గ్రామంలో బీసీ ఎస్సీలకు అందరికీ పట్టాలి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని అని వర్మన్నారు . కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామం సర్వేనెంబర్ 1లో గల 450 ఎకరాల్లో చెందుర్తి, కొడవలికి సంబంధించిన బీసీ, ఎస్సీ రైతులు ఎన్నో సంవత్సరాల నుంచి కొండనే మలుచుకొని బీపూడి చేసుకుంటూ అదేవిధంగా జీడి మామిడి తోటలు, మామిడి తోటలు పెంచుకుంటూ దానిమీద జీవనం సాగిస్తూ, వలసలు పోకుండా ఇక్కడే బ్రతుకుతున్నారు. వీరికి ఇదివరకు రెవెన్యూ అధికారులు లీజు పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది. మొన్న కలెక్టర్ పర్యటనతో రైతులందరూ కూడా భయభ్రాంతుల్లో ఉన్నారు. ఇదివరకు టిడిపి ఉన్నప్పుడు వీరిని ఖాళీ చేయించకుండా అప్పుడు కాకినాడ డంపింగ్ యార్డ్ గురించి కాకినాడ మున్సిపాలిటీ ల్యాండ్ కేటాయిస్తే అది ఆపి, ఖాళీ చేయించకుండా రైతుల్ని కాపాడము. అలాగే ఇది పోలీస్ అకాడమీ కోసం కూడా కేటాయిస్తే దాని నుంచి కూడా తప్పించడం జరిగింది. ఆ భూమి ఆక్రమణ కాకుండా ఆ విధంగా రైతులని కాపాడడం జరిగింది. , ఎట్టి పరిస్థితుల్లోనే సర్వేనెంబర్ ఒకటిలో గల వ్యవసాయం పూడి చేసుకుంటున్నా వారిని గుర్తించి వారందరికీ పట్టాలు ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ వారిని కోరుతున్నారు. వీరందరూ మా తెలుగుదేశం పార్టీ ఆఫీసుకు వచ్చి విన్నపం ఇవ్వడం జరిగింది. కొడవలి పెద్దలు, చెందుర్తి పెద్దలు, బీసీ, ఎస్సీ పెద్దలు అందరు కూడా కలిసి నాకు విన్నపం ఇచ్చి మాకు పట్టాలు కేటాయించి విధంగా తెలియజేయండి అని చెప్పి తెలియజేయడం జరిగింది. నేను కూడా ప్రభుత్వంలో ఉన్న నాయకులు అందరిని దృష్టిలోనే పెడతాను. అధికారులు దృష్టిలో కూడా పెట్టి మీకు పట్టాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు.

## 12 నుండి 17 వరకు ఇర్రిపాకలో అంగరంగ వైభవంగా శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవం

### అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సర్వాంగ సుందరంగా శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి.శివ కేశవులు కొలువైన ఈ ఆలయాల వద్ద జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ శివకేశవులను ఒకే చోట ప్రతిష్టించాలని సంకల్పంతో ఈనెల 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు శివ కేశవుల ప్రతిష్ట మహోత్సవం కొరకు ఇర్రిపాక లో ఘనంగా ఏర్పాటు జరుగుతున్నాయని 12వ తేదీ ఉదయం కాతేరు నుండి భజన బృందాలు, మేళ తాళాలతో ఊరేగింపుగా దివాన్ చెరువు, మురారి, గండేపల్లి, మల్లేపల్లి, జగ్గంపేట మీదుగా ఇర్రిపాక విగ్రహాలు చేరుకుంటాయని ఈనెల 17వ తేదీన 11: 55 నిమిషాలకు శివ కేశవుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని వచ్చే భక్తులకు భోజన ప్రసాదం, తీర్థ ప్రసాదాలు, ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని భక్తులందరూ విచ్చేసి శివ కేశవుల కృపకు పాత్రులు బు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ శాసనసభ్యులు వరపుల సుబ్బారావు, మారిశెట్టి భద్రం అని సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాలానికి ఎవరూ అతీతులుకారు :డా.ఉమర్ ఆలీషా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లాపిఠాపురం పట్నం శివార రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న కొత్త ఆశ్రమలు మహాసభలు ఆఖరి రోజు కావడంతో. పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడుతూ కాలానికి ఏ ఒక్కరూ అతీతులు కారని,మానవుడు ఆధ్యాత్మిక,తాత్విక జ్ఞానశక్తిని గురువుల ద్వారా పొందడం వలన కాలం పెట్టే పరీక్షలను సమర్ధవంతంగా ఎదుర్కొని జీవించగలడని పిఠాపురం శ్రీ విశ్వవిజ్ఞాన విద్య,ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ప్రబోధించారు.పిఠాపురం శ్రీ విశ్వవిజ్ఞాన విద్యాధ్యాత్మిక పీఠం వార్షిక మహాసభలు ముగింపురోజున భక్తులనుద్దేశించి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.పిఠాపురం పట్టణంలోని మహారాజా రైల్వేవారధి వద్ద ఉన్న శ్రీ విశ్వవిజ్ఞాన విద్యాధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమంలో ఈ నెల 9న ప్రారంభమైన పీఠం ఆధ్యాత్మిక,జ్ఞాన చైతన్య వార్షిక మహాసభలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి.ఈ సభలు ఆఖరి రోజున టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ,జనసేనపార్టీ పిఠాపురం ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్,రెడ్ క్రాస్ ఏపీ స్టేట్ ఛైర్మన్ వై.డీ.రామారావు,గోదావరి డెల్టా ఛైర్మన్ ఎం.సునీల్,ఆదిత్య విద్యా సంస్థలు చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ సభలో మాట్లాడుతూ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఆధ్యాత్మిక సభలు నిర్వహిస్తూ విశ్వ మానవ శ్రేయస్సుకు పాటుపడుతున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా పేద మహిళలకు కుట్టు మిషన్లు,దివ్యాంగులకు వీల్ ఛైర్లు,అలాగే.,భవిత దివ్యాంగుల శిక్షణా కేంద్రానికి ఎలక్ట్రిక్ స్టిమ్యులేటర్,పక్షులు ఆహారం కొరకు ధాన్యపు కుచ్చులు పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా చేతులమీదుగా అందజేశారు.హాజరైన ప్రముఖులందరినీ పీఠం తరపున డాక్టర్ ఉమర్ అలీషా ఘనంగా సన్మానించారు.అనంతరం భక్తులనుద్దేశించి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ప్రసంగించారు.కార్యక్రమంలో అహ్మద్ అలీషా,పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు,ఆకుల రవితేజ,పింగళి ఆనందకుమార్,ఎస్టీవీ వర్మ,దేవు భాస్కర్ పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ విజయం కోసం ప్రచారం

### నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

ప్రజా భూమి జగ్గంపేట



ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ విజయం కోసం జగ్గంపేట టౌన్ లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి తో కలిసి పట్టభద్రుల ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పే రాబత్తుల రాజశేఖర్ కు పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నవ్యాంధ్ర నిర్మాణ రథసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా అందిస్తూ కూటమి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకు వెళుతున్న ఆయనకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్ ను గెలిపించి విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లా లో ఏర్పాటు చేసే విధంగా చేయి చేయి కలిపి కూటమి అభ్యర్థిని గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, ఎస్వీ ప్రసాద్, కోంద్రోతు శ్రీను, నేదురి గణేష్, మండపాక వెంకటేశ్వరరావు, దాట్ల సుబ్బరాజు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, పట్టభద్రుల ఓటర్లు పాల్గొన్నారు.

## గిరిజనులకు ద్రోహం చేయాలని చూస్తే ఊరుకోం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



గిరిజన చట్టాల జోలికి గాని గిరిజనులకు ద్రోహం చేయాలని గాని చూస్తే ఊరుకోమని ఉద్యమాలు ఉధృతం చేస్తామని పలువురు గిరిజన సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్త రెండు రోజుల బంద్ లో భాగంగా, మొదటి రోజు మంగళవారం బంద్ను గిరిజన సంఘాలు, సిపిఎం, వైసిపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో చేసిన బంద్ విజయవంతం అయింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/70 (వన్ ఆఫ్ సెవెంటీ) చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వివిధ గిరిజన సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బంధుకు చిరు వ్యాపారస్తులు, ఆటో కార్మికులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి ఈ బందుకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గిరిజన చట్టాలపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలో ఫిఫ్త్, సిక్స్త్ ఏరియాలో ఆదివాసీలు చట్టాలు ఏవైతే ఉన్నాయో ఆ చట్టాలను పటిష్టంగా అమలు చేయడానికి కృషి చేయాలి తప్పా వాటిని నిర్వీర్యం చేయడానికి చూడకూడదని, గిరిజన చట్టాలు పట్ల కూటమి ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టంగా తెలియజేయాలని, జీవో నెంబర్ మూడును పునరుద్ధరించాలని ఏజెన్సీలో 100% ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లోని టూరిజం అభివృద్ధి చేయాలి అంటే ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి కానీ, గిరిజన చట్టాలను సవరించి అ బి . వ ృ ది ధ చేయాలనుకోవడం అది వారి మూర?త్వమని, స్పీకర్ ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, గిరిజన సమాజానికి క్షమాపణలు చెప్పాలని, ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ మూడును పునరుద్ధరణ చేసి 100% ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, కానీ శాసనసభ స్పీకర్ గిరిజనులను తక్కువ చేస్తూ మాట్లాడటం స్పీకర్ వ్యక్తిగతమా, లేక ప్రభుత్వ వైఖరా అనేది తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గిరిజనుల జోలికి గిరిజనుల చట్టాల జోలికి వస్తే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఎం.పి.పి,కారం లక్ష్మి, పులి సంతోష్ కుమార్, చిక్కాల బాలు, పిట్టా రామారావు, ముర్ల కనకారెడ్డి, అందడిమేని లీలా కృష్ణ, సోయం చిన్న బాబు, సున్నం రాజులు, పోడియం శ్రీరామూర్తి, తోడం రాజు, వేటకాని సూరి బాబు, కాంతారావు, పంకు సత్తిబాబు, వడ్లది రమేష్, కమ్మచిచ్చు సత్యనారాయణ (సత్తిబాబు), శ్రీరపు తాత బాబు రెడ్డి, నాల్లరపు ప్రకాష్ రావు, అఖిలపక్షం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ కుంతీ మాధవ స్వామి రథోత్సవం లో పాల్గొన్న వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కుంతీ మాధవస్వామి వారి రథోత్సవంలో అంగరంగ వైభవంగా మాధవుడు రథోత్సవాన్ని అలంకరణతో శ్రీ కుంతీ మాధవ స్వామి టెంపుల్ నుండి అంబేద్కర్ సెంటర్ ఉప్పాడ మెయిన్ సెంటర్ వరకు శ్రీ కుంతీమాధవస్వామి రథోత్సవం రావడం జరిగింది ప్రజలకి చూసేవిధంగా స్వామివారిని అలంకరణ బహు చక్కగా ఉన్నది స్వామివారి అలంకరణ చాలా బాగుందని ప్రజలు అన్నారు,శ్రీకుంతి మాధవస్వామి దర్శించుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని ప్రజలు అంటున్నారు అదేవిధంగా ఉప్పాడ సెంటర్ లొ భారీబాణాసంచితో ఈత చెట్టు , అనేక మంది కూడా సామాన్లు కాల్చడం జరిగింది, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ స్వామి వారి దర్శనం చేసుకుని, నియోజకవర్గం ప్రజలకు స్వామీ వారు ఆయురారోగ్యాలు కల్పించాలని పిఠాపురం ప్రజలందరికీ మాధవుడు ఆశీస్సులు ఉండాలని అన్నారు

# న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి న్యాయ సేవ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవ అధికార సంస్థ వారి ఉత్తర్వులు మేరకు మార్కాపురం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏడవ వార్డులో ప్యానల్ లాయర్ రామయ్య అంగన్వాడి టీచర్ గ్రామ సచివాలయ సిబ్బంది న్యాయ సేవా సహాయకులు భాష ఇంటింటికి వెళ్లి వివిధ రకాల అంగవైకల్యానికి గురైన బాల బాలికల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాల్య వివాహాలు ఏవైనా ఈ ప్రాంతంలో జరిగాయా లేవా అని ఆరా తీశారు. అనంతరం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. న్యాయ సేవా అధికార సంస్థ చట్టం ద్వారా కల్పించే ప్రయోజనాలను తెలియజేశారు.

# ఘనంగా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం గొప్ప భారతీయ తత్వవేత్త, ఆర్థికవేత్త,ప్రముఖ పాత్రికేయుడు, ఏకాత్మతా మానవతావాదం అంత్యోదయను ప్రవచించిన భారతీయ జనసంఘ్ పార్టీ పూర్వ అధ్యక్షులు దివంగత పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి మంగళవారం బిజెపి పట్టణ శాఖ కార్యాలయంలో పలువురు బీజేపీ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని చిట్టచివరి వ్యక్తి వరకు అందించిన నాడే నిజమైన స్వాతంత్ర్యము లభించినట్లని వారి మాటలను సాకారం చేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు పట్టణ మహిళా అధ్యక్షురాలు మిరియాల వాసవి ప్రియ చిన్నయ్య సతీష్ రామకృష్ణ మురళి వెంకటేశ్వర్లు నాగరాజు చక్రి పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# కరాటీ లో సత్తా చాటిన వాసవి విద్యానికేతన్ విద్యార్థులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లోని వాసవి విద్యానికేతన్ విద్యార్థులు ఈ నెల 9వ తారీకున విజయవాడ లో జరిగినటువంటి 22వ ఆంధ్ర ప్రదేశ్ కరాటే ఛాంపియన్షిప్ 2024-25 పోటీలలో 2వ తరగతి చదువుచున్న సాహిత్య వెండి మరియు కాంస్య పథకాలను కైవసం చేసుకుంది. అలాగే 8వ తరగతి చదువుచున్న నిఖిల హరి కాంస్య పథకం సాధించింది. కేవలం చదువు పట్లనే కాకుండా ఇటువంటి శారీరక దృఢత్వాన్ని పెంచే మరియు డిఫెన్స్ ఆక్టివిటీస్ అయిన కరాటే ఎంచుకుని పథకాలను సాధించిన విద్యార్థినులను డైరెక్టర్ మరియు ప్రిన్సిపల్ కె. రంగయ్య మరియు ఏవో కె. రంజిత్ కుమార్ గార్లు ప్రశంసలు అందించారు. మిగలా విద్యార్థినీ విద్యార్థులకు కూడా విద్యతో పాటు సామాజిక నైతిక విలువలతో పాటు పామర్థ్యాలను కూడా కలిగి ఉండాలని సూచించారు.

# వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహణ




ప్రజాభూమి మార్కాపురం....

మార్కాపురం మండలం మిట్టమీద పల్లె గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా బొడిచెర్లలోని గ్రామ వార్డు సచివాలయం సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో భాగంగా 100 మంది విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయినీరాలు సంధ్యారాణి వృత్తి విద్యా ఉపాధ్యాయులైనటువంటి ఉస్మాన్ భాష సందర్శించి అక్కడ సచివాలయ సిబ్బంది విద్యార్థినీ,విద్యార్థులకు ఐటి ఐపై అవగాహన కల్పించడం జరిగింది.సచివాలయ సిబ్బందికి ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థినీ విద్యార్థులలో ఒక ప్రత్యేకమైనటువంటి ఆలోచనలు పెంపొందించడం, టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలో అర్థమవుతుందని తెలిపారు. గత పది సంవత్సరాలగా ఏపీ మోడల్ స్కూల్ నందు వృత్తి విద్యా కోర్సులు అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత పొంది అనేక సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్నారని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలియజేశారు.

# విద్యుత్ షాక్‌తో తల్లి, కొడుకు మృతి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బి. కోడూరు మండలంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన కూరాకు జయరాం రెడ్డి (48) గురమ్మ ( 60) విద్యుత్ షాక్ తో మృతి చెందారు. గుంతపల్లి గ్రామ సమీపాన ఉన్న తెలుగు గంగకాలువలో మోటర్ పెట్టి పొలానికి నిరంధిస్తున్నారు. మోటరు ఆడకపోవటంతో చిన్నపాటి మరమ్మత్తులు చేస్తున్న సమయంలో జయరాంరెడ్డికి విద్యుత్ షాక్ తో గిలగిలా కొట్టుకుంటుండగా తల్లి గురమ్మ గమనించి కొడుకును పట్టుకోవటంతో ఆమె కూడా విద్యుత్ షాకు గురై చనిపోయింది. వీరి ఇరువురు చనిపోవడంతో గుంతపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. బి. కోడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి వైద్య ఖర్చులకోసం సహాయం చేసిన నీడ్ అండ్ డీడ్ స్వచ్ఛంద సేవ సంస్థ.

## పాప వైద్య ఖర్చులకోసం దాతలు సహకరించండి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం కారుమానుపల్లి గ్రామంకు చెందిన మంచా భాస్కర్ కృష్ణవేణి దంపతులకుఇద్దరుసంతానం.మొదటి పాప పేరు రక్షణ.ఈమే అన్నప్రాసన సమయానికి నోట్లో అన్నంపెట్టగావాంతులుచేసుకుంది.తల్లిదండ్రులు ఇదేదో సాధారణ వాంతిచేసుకుందిఅనుకున్నారు.ఇదే క్రమంలో ప్రతిరోజు అన్నం పెడుతూ ఉండగా నెలరోజుల పాటు ఆహారం కడుపులోకి వెళ్ళక వాంతులుచేసుకుంటూఉంది.తల్లిదండ్రులు కంగారుపడి ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షలు చేయించగా అన్నవాహిక పెద్ద పేగు మూసుకుపోయిందని, అందుకనే ఆహారం కడుపులోకి వెళ్ళక వాంతులు అవుతున్నాయని వైద్యులు తెలిపారు.పది లక్షల మందిలో ఒకరికి మాత్రమే ఇలాంటి వ్యాధి సోకుతుందని ఇలాంటి వారికి పాలు నీళ్లు మాత్రమే తాగించాలని వైద్యులు తెలిపారు.గత ఐదేళ్ల నుంచి పాలు నీళ్లతోనే బ్రతుకుతుంది. ఏ ఆహారం తీసుకున్నపేగుమూసుకుపోవడంతో తిన్న ఆహారం గొంతులోనే ఉండటంవల్ల అరాయించుకోలేక నోటిలో వేలు పెట్టుకుని వాంతులు చేసుకుంటుంది.ఆపరేషన్ చేస్తే పెద్దపేగు సాధారణం గా ఓపెన్ అవుతుంది అని,అందరిలాగా అన్నం తినడం నీళ్లు త్రాగడం చేయొచ్చని వైద్యులు చెప్పారు.ఆపరేషన్ గాను 8లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం వారిది.కుటుంబ అవసరాల నిమిత్తం పాప వైద్యం నిమిత్తం తన సొంత గ్రామం విడిచిపెట్టి మార్కాపురం పట్టణం విద్యానగర్ కాలనీ జార్జి ఫార్మసీ కాలేజ్ వెనకాల చిన్న అద్దె ఇంట్లో ఉంటూ ఒక చిన్న హాస్పిటల్ లో కాంపౌండర్ గా పని చేస్తూ వచ్చిన జీతంతో కుటుంబాన్ని పోషించుకుంటూ రెండు నెలలకు ఒకసారి రాజమండ్రి కార్పొరేట్ హాస్పిటల్స్ కి పాపను తీసుకువెళ్లి దాదాపుగా పాతిక వేల రూపాయల ఖర్చు పెట్టుకుని పాపకు వైద్యం చేపి స్తున్నారు.ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసినట్లయితే తన పాపకి పూర్తిగా నయం అవుతుందని తల్లిదండ్రులు వారి ఆవేదనను వ్యక్తపరిచారు ఈ విషయం తెలుసుకున్న విజన్ న్యూస్ టీవీ వారు నీడ్ ఎన్ డీడ్ స్వచ్ఛంద సేవా సంస్థకు తెలియపరచగా బి శివకుమారి బి.రాజేష్ కుమార్లు పాపకి కొంత ఆర్థికసహాయంఅందజేశారు.కొంతమంది టీచర్స్ కూడా పాప పరిస్థితి తెలుసుకోవడం కోసం వచ్చారు.వీరిలో హెచ్ ఎం శ్రీనివాసరావు,టీచర్ డి బాలయ్య ఆర్టీసీ కండక్టర్ సాగర్,కె అనిల్ రిటైర్డ్ హెచ్ఎం గోను సుబ్బారావు,సిపిఎం నాయకులు గుమ్మ బాలనాగయ్య తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా దాతలు సహృదయంతో పాపకి సహాయం చేసేవారు ఉంటే 8374389936 ఈ నెంబర్ కి కాంటాక్ట్ చేసి వారికి ఆర్థికంగా సహాయం చేయగలరని కోరారు

# బండి నర్వ దేవాలయ నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు.

## ఫలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డిల ప్రయత్నం

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండలం టేకూరుపేట రోడ్డులోగల బండి నరవ దేవాలయ ప్రదేశంలో పోరుమామిళ్ల, బి. కోడూరు, కాశినాయన, కలసపాడు మండలాలలోని దాతలు సహకారంతో 108 శివలింగములతో శ్రీ నందీశ్వరాలయాన్ని నిర్మించి సదరు ప్రదేశాన్ని కడప జిల్లాలోనే ఒక గొప్ప ఆధ్యాత్మిక ధార్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పించడం జరిగింది. భక్తుల సంకల్పం మరియు కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొనిరెడ్డి విజయమ్మ మరియు బద్వేల్ తాలూకా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి విశేషమైన కృషితో దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి కోటి రూపాయలు ప్రభుత్వ నిధులను దేవాలయ నిర్మాణం కొరకు మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బండి నర్వ దేవాలయ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మకి మరియు రితేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. బండినరవ దేవాలయ గౌరవ అధ్యక్షులు బీరం రామలక్ష్మిరెడ్డి సహకారంతో బండి నర్వ దేవాలయ కమిటీ అధ్యక్షులు పంగా గురివిరెడ్డి,



ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసులు, సభ్యులు పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, ఫణీరావు, కల్లూరు రాంభూపాల్ రెడ్డి, పెద్దిరెడ్డి రమణారెడ్డి, గుర్రం పుల్లపనాయుడు, బీరం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయమ్మని ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టేకూరుపేట చంద్రయ్య, నరసింహారెడ్డి, వెంకటరామిరెడ్డి, పద్మనాభరెడ్డి, కమ్మవారిపల్లె నవీన్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ బండినరవ దేవాలయ ప్రాంతం ఆధ్యాత్మిక క్షేత్రంగా, టూరిస్ట్ ప్లేస్ గా అభివృద్ధి చేయుటకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలియచేశారు.

# అర్చకులు శ్రీరంగరాజన్ పై దాడి దుర్మార్గం

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



చిలుకూరు లోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ పై జరిగిన దాడి దురదృష్టకరమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆలయంలో ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న రంగరాజన్ పై అల్లరి మూకల దాడి హేయమైన చర్య అన్నారు. దాడి సంఘటన తెలియగానే తనను తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి ఒక వ్యక్తి పై కాకుండా ధర్మ పరిరక్షణ పై జరిగిన దాడిగా పరిగణించాలని కోరారు. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను తెలుసుకుని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

# మాజీ శాసనసభ్యులు రాచమల్లుకు సమస్యలు వివరించిన ప్రొద్దుటూరు పురపాలక నగర దీపికలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ని మంగళవారం కలిసిన ప్రొద్దుటూరు పురపాలక నగర దీపికలు కలిసి వారి సమస్యలను వివరించారు. గత 12 సంవత్సరముల నుండి ప్రొద్దుటూరు పురపాలక సంఘం నందు నగర దీపికలుగా పనిచేస్తున్న 25 మంది మహిళలను మార్చి నుండి తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారని వారు రాచమల్లు కప వివరించారు. ఈ విషయమై స్పందించిన రాచమల్లు నగర దీపికలను తొలగించకుండా ఉండేందుకు మార్చిలో జరగబోయే మున్సిపల్ కౌన్సిల్లో పోరాటం చేస్తామని వివరించారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవనిపోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోడ్డు సేఫ్టీ లో భాగంగా పోరుమామిళ్ల లోని ఆటో డ్రైవర్ లను అందరిని కౌన్సిలింగ్ నిమిత్తం పోలీస్ స్టేషన్ కి పిలిపించి సూచనలు ఇవ్వడమైనది. ఆటో డ్రైవర్ లు అందరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.ఆటో డ్రైవర్ లు వాహనానికి సంబందించిన అన్ని డాకుమెంట్స్ వ్యాలిడిటీ తో కలిగి ఉండాలి.ఆటో డ్రైవర్ లు అందరూ యూనిఫార్మ్ ధరించాలి.ప్రయాణికులను ఆటో ఎక్కించుకునే సమయంలో మరియు వారిని దించే సమయంలో రోడ్ ఎడమ ప్రక్కకు ఆపి ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడాలి.ఆటోలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు. ఆటోను పరిమితి మించి స్పీడ్ పోనివ్వరాదు. ఆటో డ్రైవర్ లు ప్రయాణికులతో మర్యాధపూర్వకంగా నడుచుకోవాలి. ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలి పేర్కొన్నారు.

# సెమిస్టర్ ఫలితాలలో వేదవ్యాస విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

యోగి వేమన యూనివర్సిటి డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి విద్యార్థినీ, విద్యార్థులు యూనివర్సిటి స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వర రెడ్డి తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శన రెడ్డి, యన్.యస్.యస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజ, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# జాతీయ రహదారి లో భూములు కోల్పోయే రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం

## - జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



రాయచోటి చాగలమర్రి జాతీయ రహదారి లో భూములు కోల్పోయే రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ తెలిపారు.మంగళవారం స్థానిక కొత్తపల్లి పంచాయతీలో చాగలమర్రి రాయచోటి ఎన్.హెచ్ రహదారిలో భూముల కోల్పోయే వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో కోల్పోయే వారికి ఎకరాకు 1,08,16184 తో పాటు వ్యవసాయ బోరు ఉంటే దానికి ప్రత్యేక మొత్తం అందజేస్తామని వివరించారు. అగ్రికల్చర్, ల్యాండ్ కన్వర్షన్ లేకుంటే గజం రూ.2100 చొప్పున రిజిస్టర్ రేటు ప్రకారము పరిహారం అందిస్తామన్నారు. ప్రొద్దుటూరు ప్రాంతంలో ఐదు నుంచి పది కోట్ల వరకు ప్రైవేట్ మార్కెట్లో ఎకరా భూమి ఉందని దానికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రైతులకు ప్రాతి యజమానులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.సాయి కృప వెంచర్ లో 2.5 ఎకరా వెళుతుందని బాధితులకు సరైన న్యాయం చేయాలని సర్పంచ్ కోరారు.గండికోట ముంపు గ్రామాలు పెట్టిన పరిహారాన్ని మాకు కూడా అందించాలని మహబూబ్ ఖాదర్ బాదు బాధితుడు తనగొడును వెలిబుచ్చారు. పొద్దుటూరు చుట్టుపక్కల నాలుగైదు కిలోమీటర్ల లోపు అగ్రికల్చర్ ల్యాండ్, లేదని ఫ్లాట్స్ వేసి అలానే లావాదేవీలు నడుపుతున్నట్టు ఇక్కడ భూమి ఎకరా ఐదు కోట్ల పైనే ఉంటుందని కోల్పోయిన బాధితులు దశమందం బాబు తెలిపారు. రోడ్డుకు సేకరించిన భూములకు కేటగిరిలుగా విభజించి పరిహారం ఇస్తామన్నారు. స్థలాలకు, భూములకు, గృహాలకు ధరలను నిర్ణయించి ప్రకటించడం జరుగుతుందన్నారు. కాగా బాధితులు పరిహారం పెంచాలని కోరగా, తహసీల్దార్ గంగయ్య అడిగే విధానం ఇది కాదని వ్యంగ్యంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ వెంకటపతి, ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దార్ గంగయ్య, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ప్రభుత్వ అధికారులు భూములు కోల్పోయిన బాధితులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ని త్వరగా ప్రారంభించాలి

## - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానికంగా నిర్మితమైన రైతు బజార్ ని త్వరగా ప్రారంభించి, వినియోగంలోకి తీసుకురావాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి రైతు బజార్ ని ఆయన సందర్శించారు. అలాగే సంబంధిత మార్కెటింగ్ అధికారులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు, కొనుగోలు దారులకు ఉభయ తారకంగా ఉంటుందన్న సదుద్దేశంతో ప్రభుత్వం రూ.1.20 కోట్లతో సర్వాంగ సుందరంగా రైతు బజార్ ని నిర్మించారన్నారు. 8 రూమ్ లు, 44 స్టాళ్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఏడాదిన్నర క్రితమే నిర్మాణం పూర్తైనట్లు చెప్పారు. మార్కెటింగ్, పంచాయతీ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పటి వరకు రైతు బజార్ వినియోగంలోకి రాలేదన్నారు. ఇలాగే కొనసాగితే నిర్మాణాలు శిథిలావస్థకు చేరుతాయని వెల్లడించారు. జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుని రైతు బజార్ ని వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, వేమా రాజా, నాగరాజు, వెంకటేష్, మాస్, బద్రీ, రమణ, వినయ్, మార్కెటింగ్ సిబ్బంది రుచిత, సుకుమార్, దీవెనమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి


## సూర్యప్రభ -చంద్రప్రభవాహనాలపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీరంగడు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవా లలో భాగంగా మంగళవారం సూర్యప్రభ వాహనం పై , సాయంకాలం చంద్రప్రభ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీరంగనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై పులివెందుల పురవీధుల్లో శ్రీ రంగనాథస్వామి ఊరేగింపు కొనసాగింది. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై స్వామివారు పట్టణంలో విహరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రూప్ ఫుల్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఏవో రమణలు పర్యవేక్షించారు.

## భారత మాత ముద్దు బిడ్డ దీనదయాల్ ఉపాధ్యాయ
### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీందయాల్ ఉపాధ్యాయ గారి వర్ధంతి ని పురస్కరించుకుని స్థానిక బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదం, అంత్యోదయ ను బీజేపీ పార్టీ కి అందించిన మహనీయుడు మానవతా వాది, తత్వవేత్త, జ్ఞాని దీందయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. అంత్యోదయం అంటే సమాజలోని చిట్ట చివరి వ్యక్తి కి సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పని చేయాలని అన్నారు. అంత్యోదయను స్ఫూర్తిగా తీసుకుని నాటి ప్రధాని వాజ్ పాయ్, నేటి ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన అందిస్తున్నారని చెప్పారు. ప్రపంచ దేశాలలో అగ్రగామీగా భారత్ ను నిలిపెందుకు మోడీ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యమే ధ్యేయం గా మోడీ పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుస్మా, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివ కృష్ణ, రంగా రెడ్డి, ప్రసాద్ రెడ్డి సురేష్, నాగ ప్రసాద్ సునీల్, సురేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుడు పల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన



మండలంలోని ఉలిమెళ్ళ, బొగ్గుడపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పులివెందుల జి నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులతో ప్రతి ఒక్క రైతు భూమి పాస్ బుక్, వారి ఆధారకు లింక్ అయినా ఫోన్ తీసుకొని వారి యొక్క గ్రామానికి సంబంధించిన రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్(14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు ) తప్పకుండా చేయించుకోవాలని తెలియజేశారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందే పథకాలు రాయితీలు పెట్టుబడి, ఎరువుల రాయితీలు పంటల భీమా పంటలకు కనీస మద్దతు ధర పంటల రుణాలు వివిధ రకాల సేవలకు ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. కావున ప్రతి ఒక్క రైతు తమ ఆధార్ కార్డు మొబైల్ నెంబరు తీసుకొని వారి యొక్క గ్రామ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు గ్రామ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పులివెందుల ను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ కుటుంబానిదే
### వైఎస్ఆర్సీపీ యూత్ నాయకులు వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు కూడా కుప్పం ను పులివెందుల తరహ లో అభివృద్ధి చేయలేకపోయారు అని,చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పులివెందుల కు ఎన్ని కోట్లు అభివృద్ధి కి విడుదల చేశారో టిడిపి నేత బిటెక్ రవి చెప్పాలనీ వైఎస్ఆర్సీపీ యూత్ నాయకులు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఇప్పటికీ అధికారం లేకపోయినా మా నాయకులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి చొరవతో ఎంపి ల నిధులతో ఆగిన పులివెందుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాడా నిధుల ద్వారా పులివెందుల ను అభివృద్ధి చేస్తుంటే చంద్రబాబు చూసి ఓర్వలేక ఇక్కడికి ప్రచారానికి వచ్చి ఇంత నిధులు పులివెందుల కు అవసరమా అని వెటకారం చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. పులివెందుల కు కొన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసి చివరి 10 శాతం మిగిలిన పనులు చేయలేక పదే పదే ప్రస్తావిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. పులివెందుల ప్రతిష్ట ను దెబ్బ తీసిన నీచ సంస్కృతి బిటెక్ రవి దే అన్నారు.పులివెందుల లో మిగిలిన 5 శాతం యుజిడి పనులు వాటర్ గ్రిడ్ పనులు, స్మశాన వాటిక పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఈ తొమ్మిది నెలల్లో ఎంత మేర నిధులు పులివెందులకు బిటెక్ రవి తెప్పించారో చెప్పాలి అన్నారు.ఇక పులివెందుల అభివృద్ధి ఎవరి హయం లో జరిగింది అనేది చిన్న పిల్లాడిని అడిగిన చెప్తారు అని ఆయన అన్నారు. టిడిపి నాయకులు కవ్వింపు చర్యలు మానుకొని అభివృద్ధి కొనసాగించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి పలు కుటుంబాలు
### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక క్రిస్టియన్ కాలనీకి చెందిన పలు కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరారు. మంగళవారం ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంతంలో ఆ పార్టీ మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి వీరిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో బాబు, రమేష్, సురేష్, గంగరాజు, విజయ్, రాజు, రమేష్, అశోక్, సురేంద్ర, బాబు కుటుంబాలు టిడిపి పార్టీలోకి చేరాయి. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తమ కుటుంబాలు టిడిపిలోకి చేరడమైందన్నారు. అలాగే టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు, వీరి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టిడిపిలో చేరిన ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి గుర్తింపు పొందాలన్నారు. తమ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, మల్లికార్జున, మహమ్మద్, వేమాకుమార్, దక్కారమేష్, యాసిన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణ

**రామాలయంలో జీర్ణోద్ధరణ పనులు పరిశీలన**
**కోదండ రాముని బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు**
**టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం**

ప్రజా భూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 5 నుండి 9వ తేదీ వరకు మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం చెప్పారు. మంగళవారం నాడు శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో జరుగుతున్న జీర్ణోదరణ మరమ్మత్తు పనులు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జేఈవో అధికారులతో ఒంటిమిట్టలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం గత ఏడాది సెప్టెంబరు 6 నుండి 8వ తేదీ వరకు "బాలాలయం" నిర్వహించినట్లు తెలిపారు. భారత పురాతత్వ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో పునరుద్ధరణ పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సకాలంలో ఆలయ పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని టిటిడి అధికారులను కోరారు.మార్చి 5 నుండి 9వ తేదీ వరకు ఆలయంలో మహా సంప్రోక్షణ నిర్వహించి, భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించనున్నట్లు తెలియజేశారు. కడప జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం త్వరలో జిల్లా అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు.ఒంటిమిట్ట ఆలయ పునరుద్ధరణ పనులు, ఏప్రిల్ నెలలో జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో జేఈవో సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని వేసవి నేపథ్యంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు అనంతరం జేఈవో ఆలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు, కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఈ శ్రీ సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో పి.వి.నటేష్ బాబు, విజిఓ సదాలక్ష్మి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**వేడుకగా అంకురార్పణ మహోత్సవం**

ప్రజాభూమి, పులివెందుల



భారతదేశంలో మధ్యరంగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనం గా ప్రారంభమయ్యాయయి. ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ నేతృత్వంలో అర్చక బృందం శశిధర్, నాగపనీంద్ర, రాజసింహ శర్మల ఆధ్వర్యంలో వేకువ జామునే స్వామి వారికి అభి షేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హోమాలను నిర్వహించి కలశాలను ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ ఆధ్వర్యం లో బ్రహ్మోత్సవాల ధ్వజా రోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తులను శ్రీ రంగనాథ స్వామి ఆలయం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించే పూలంగళ్ల సర్కిల్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వ హిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకట రమణలు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన హనుమద్ వాహన సేవ,15వ తేదీన గరుడ వాహన సేవ,16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం, 17వ తేదీన బ్రహ్మరథోత్సవ (తేరు) కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఉత్సవాలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ప్రతిరోజూ రాత్రి 8 గంటలకు పులివెందుల పట్ట ణంలోని పూలంగళ్ల సర్కిల్లో ప్రతిరోజు నాటకాలు, డ్రామాలు, దేవతా మూర్తుల వేషధారణలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్, పాలక మండలి సభ్యులు దశరథ రామిరెడ్డి, కాంబోజి మల్లికార్జున ,మేడం దినేష్ కుమార్, పట్టాభి రామయ్య బత్తిన శంకర్, ఆలయ సిబ్బంది పురుషోత్తం ,విజయ్, రవి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కౌన్సిలర్, మరో 20 మంది టిడిపిలోకి చేరిక

**చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు చూసి వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు**
**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగూట్ల మధుసూదన్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



చంద్రబాబు నాయుడు పాలనలోరాష్ట్ర అభివృద్ధి, బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ సూపర్ సిక్స్ పథకాల కు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ లోకి వైఎస్ఆర్సిపి చెన్నా రెడ్డి కాలనీ 30వ వార్డు కౌన్సిలర్ కొట్లూరు షాహీద , మరో 20 మంది మంగళవారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షాహిదమాట్లాడుతూ గత వైసిపి పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, చంద్రబాబు నాయుడు పాలనలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు కు ఆకర్షితులై వైకాపాను వీడి టిడిపిలో చేరడం జరిగిందన్నారు. వైకాపా పార్టీలో ఎంత కష్టపడినా కొంతమందికే ప్రాధాన్యత ఉందని కష్టపడి పని చేసినవారికి గుర్తింపు లేదన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపి మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. మున్సిపా లిటీ టిడిపి కైవసం చేసుకునేందుకు కష్టపడి పని చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి అందరికీ న్యాయం చేసుకుంటూ పోతున్నదని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఏమి న్యాయం జరగలేదని, కూటమి ప్రభుత్వంలో చేరితే ప్రజలకు కూడా నేను న్యాయం చేసేందుకు వీలుంటుందని ఉద్దేశంతో మధుసూదన్ రెడ్డి సమక్షంలో సిద్దయ్య మరో 20 మంది కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరామని ఆమె అన్నారు. అనంతరం తూగుట్ల మధు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మున్సిపాలిటీలో ఎన్నో అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్నాయని, ముఖ్యంగా కొన్నిచోట్ల రోడ్లు,భూగర్భ డ్రైనేజీ నీటి సమస్యలు కూడా ఉన్నాయని,ఈ సమస్యలను పులివెందుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీలో విజయకేతనం ఎగరవేయడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్ర మంలో తెదేపా సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి, టిడిపి మాజీ కౌన్సిలర్ పద్మావతి, అంజి, భాష, చాంద్ బాషా, బాబావాలి, కమల్ భాష, షాజహాన్, శీను, రాజవల్లి, రోషన్ వల్ల, ముబారక్ , తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలలో కొనసాగించాలి: జన విజ్ఞాన వేదిక నాయకులు దాదా పీర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:




డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలలో కొనసాగించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు,రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పై జన విజ్ఞాన వేదిక రూపొందించిన కరపత్రాలను హెచ్ఎం రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు దాదా పీర్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానంలో 11,12 తరగతులలో కొద్ది మంది మాత్రమే జీవశాస్త్రం ఎంచుకుంటారని, అందువల్ల పదవ తరగతి పాఠ్యాంశాల నుండి డార్విన్ పాఠాన్ని తొలగించడం వలన విద్యార్థులు సైన్సును తెలుసుకోలేక పోతారన్నారు. జీవరాశి పుట్టుక గురించి, ఇప్పటివరకు జరిగిన మార్పుల గురించి తెలుసుకోవాలంటే 10 వ తరగతి పాఠ్యాంశాలలో తప్పక డార్విన్ సిద్ధాంతం ఉండాలన్నారు. దీనివలన విద్యార్థులు జంతు, వృక్ష జీవరాశిలో ఏ విధంగా శరీర మార్పులు ఏర్పడ్డాయో తెలుసుకుంటారన్నారు. గతంలో ఉన్న జీవరాశి ప్రస్తుతం అంతరించిపోవడానికి గల కారణాలు విద్యార్థులు తెలుసుకుంటారన్నారు. మానవుడు ఏ స్థాయి నుండి ఈ స్థాయి రూపానికి ఎలా వచ్చాడో విద్యార్థులు తెలుసుకోవడానికి డార్విన్ సిద్ధాంతాన్ని వారు తప్పక చదవాలన్నారు. అలాగే ఎన్నో రోగకారక సూక్ష్మ క్రిముల యొక్క పరిణామాన్ని అంచనా వేసి దానిద్వారా మానవాళికి జరిగే నష్టాలను అరికట్టడానికి అవసరమైన ఔషధాలను కనిపెట్టడానికి కూడా ఈ జీవ పరిణామ సిద్ధాంతం ఒక ఆధారాన్ని ఇస్తుందన్నారు. డార్విన్ కొన్ని సంవత్సరాలుగా సేకరించిన రుజువులు, దానిమీద వివిధ శాస్త్రవేత్తలు ఇప్పటివరకు సేకరించిన అధ్యయనాలు విద్యార్థులకు సైంటిఫిక్ మెథడ్ గురించిన అవగాహనను కలిగిస్తాయని దాదా పీర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, సురేష్ కుమార్, మహేష్ కుమార్, విజయలక్ష్మి, పరిమళ జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు షిరిడి సాయిబాబా ఆలయంలో పాలాభిషేకం,హోమాలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం మాఘ పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి 108 బిందెల పాలాభిషే కం , సామూహిక హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు శ్రీరామ సుబ్బయ్య , పూజారి మురళి స్వామి లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మాఘ మాసంలో అత్యంత వైభవంగా సాంప్రదాయబద్ధం గా షిరిడి సాయినాధునికి క్షీరాభిషేకాలు వేదమం త్రోచ్చారణతో వేద పండితులచే హోమాలు తదితర పూజా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకారాలు, అభిషేకాలు, నిర్వహించడం జరు గుతుందని పులివెందల పట్టణ పరిధిలో స్వామి వారి అభిషేకాలు హోమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

## ఆప్కాస్ రద్దు సరికాదు
### మాజీ ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆప్కాస్ సంస్థను రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని, రద్దు చేస్తే కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటారని మాజీ ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ఫిబ్రవరి 6న కూటమి ప్రభుత్వం మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉప సంహరించుకోవా లన్నారు. ఆప్కాస్ రాకముందు ఏజెన్సీ వ్యవస్థ నడిచేదని, ఇందులోని దళారులు ఉద్యోగుల జీతాల్లో పర్సంటేజ్ తీసుకునేవారని, ఎప్పుడో 5 నెలలకు, 6 నెలలకు జీతాలు వచ్చేవని, ఉద్యోగ భద్రత ఉండేది కాదని అన్నారు. ఇది గమనించిన వైసీపి ప్రభుత్వం ఆప్కాస్ ను తీసుకు వచ్చిందని, ప్రతి నెలా కరెక్ట్ గా 1వ తారీఖునే జీతాలు వచ్చేవని అన్నారు. ఆప్కాస్ వల్ల కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సంతృప్తికరంగా ఉన్నారని, దీన్ని సపరేట్ చేయడం సరికాదని, పాత పద్ధతికే పోవడం వల్ల తిరిగి సమస్యలు తలెత్తుతాయని కళ్యాణ్ చక్రవర్తి అంటున్నారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ లాంటి సామాజిక సౌకర్యాలకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ఆప్కాస్ ను కొనసాగించాలని, పగడ్బంధీగ అమలు చేయాలని ఆయన అన్నారు.

ప్రజాభూమి

సత్యసాయి, అనంతపురం

# జాతీయ సమైక్యత శిబిరానికి బాలయేసు విద్యార్థిని

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని బాలయేసు డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైంది. విద్యార్థిని జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైంది. కళాశాలలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న సూరి సద్మ జాతీయ సమైక్యత శిబిరానికి అర్హత సాధించినట్లు శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. సమన్వయాధికారి ఆచార్య మురళీధర రావు నుండి సమాచారం అందినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. ఆ విద్యార్థిని మహారాష్ట్ర లోని కొల్హాపూర్ శివాజీ విశ్వ విద్యాలయం లో ఈ నెల 16 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాలకు చెందిన విద్యార్థిని జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక కావడం పట్ల కళాశాల అధ్యక్షులు యం. బలరామి రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్. జియావుల్లా ఖాన్, ప్రోగ్రాం అధికారులు అశ్వర్థ నారాయణ, హరీష్ అధ్యాపకులు శివరామిరెడ్డి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. జాతీయ శిబిరంలో కూడా విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆంధ్ర ప్రదేశ్ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

# మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవాలి

## -వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పురపాలక సంఘం పరిధిలో అన్ని వార్డుల్లోనూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. వార్డు పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుతో కలిసి 5 వ వార్డు ఆబాద్ పేటలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురికి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని, వీధి దీపాలు వెలగడం లేదని, కాలువలు, నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని చైర్మన్ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు స్థానికులు. దీనిపై మున్సిపల్ చైర్మన్ స్పందిస్తూ వార్డు ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడైనా తనను కలవవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, మునిసిపల్ డి.ఈ.ఈ. వాణీ, ఏ.ఈ. లు జనార్ధన్, ధీరజ్, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు రిమాండ్ ఖైదీ మృతి పై మెజిస్టీరియల్ విచారణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ఉప కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న లేపాక్షి మండలం మద్దిపి గ్రామానికి చెందిన టి.కొత్తపల్లి కదిరప్ప గత ఏడాది నవంబర్ 27వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. దీనిపై అప్పట్లో స్థానిక వన్ టౌన్ పోలీసులు అనుమానాస్పద స్థితి మృతి కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి మరుణాయుధాలతో దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురి చేశారన్న అభియోగంపై వివిధ సెక్షన్ల కింద కదిరప్ప పై పోలీసులు కేసు నమోదు చేయగా ఉపకారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే అనారోగ్యంతో ఆయన మృతి చెందగా పోలీసులు అనుమానాస్పద స్థితి కింద కేసు నమోదు చేశారు. దీనిపై బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెనుకొండ సబ్ డివిజనల్ అధికారి మెజిస్టీరియల్ విచారణ నిర్వహించనున్నట్లు తహసిల్దార్ వెంకటేష్ తెలిపారు. మృతుడికి సంబంధించి విషయాల తెలిసిన వ్యక్తులు ప్రమాణ పత్రం ద్వారా వివరాలను తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఉదయం 11 గంటల నుండి సబ్ డివిజనల్ అధికారి అందుబాటులో ఉంటారని వివరాలు తెలిసిన వ్యక్తులు తెలియజేయాలని తహసిల్దార్ కోరారు.

# ఉత్తమ సర్పంచ్ సాకే తిరుపాల్ కు వైద్య సిబ్బంది సన్మానం

ప్రజాభూమి, రాప్తాడు :



జాతీయస్థాయిలో ఉత్తమ సర్పంచ్ గా పురస్కారం అందుకున్న సర్పంచ్ సాకే తిరుపాల్ కి మంగళవారం ప్రాథమిక వైద్యశాల సిబ్బంది వైద్యాధికార శివకృష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వైద్యాధికారి శివకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంలో సర్పంచ్ పాత్ర కీలకమని ముఖ్యంగా గ్రామంలో మౌలిక వసతులైన పారిశుద్ధ్యం, త్రాగునీరు , విద్యుత్ విద్య వైద్యం తదితర అంశాలపై ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ గ్రామ పంచాయతీ ప్రజలకు మెరుగైన సేవలు అందించిన సర్పంచ్ కు జాతీయస్థాయిలో గుర్తింపు రావడం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న సర్పంచ్ సాకేతిరుపాల్ ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లి రెడ్డిపల్లి లో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట.

ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలోని మల్లి రెడ్డిపల్లి గ్రామంలో బైలాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తజన సందోహం మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది. గత రెండు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా నవగ్రహ హోమము, శ్రీరామ హోమము, నారాయణ హోమాలను నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆంజనేయ స్వామి విగ్రహానికి పేద పండితులు ప్రాణ ప్రతిష్ట గావించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వేదమంత్రోచ్చారణల మధ్యన బైలాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లీ రెడ్డిపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య:ఏవో కాత్యాయని

ప్రజాభూమి, పుట్లూరు

రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.

ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అని ఏవో కాత్యాయని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.

ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.

ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది.

భూ ఆధారిత పథకాలైన 1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,7.సూక్ష్మసేద్యం పైరాయితీ,8.పంట రుణాలు9.పెట్టుబడి సాయం..తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది.సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటి పారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు.

ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.

### నమోదు విధానం

రైతులు వారి1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుందనీ వ్యవసాయ అధికారి కాత్యాయని తెలిపారు.

# రైతులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి -వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




భూములు కలిగిన రైతులందరూ వ్యవసాయ అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ సూచించారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ మండల పరిధిలోని కొటిపి, అప్పలకుంట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల్లో భాగంగా భూమి ఉన్న ప్రతి ఒక్క రైతులకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ వల్ల భవిష్యత్తులో వ్యవసాయ శాఖలో అన్ని పథకాలకు ఈ రిజిస్ట్రేషన్ నెంబర్ ద్వారా అని సేవలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ కోసం రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తీసుకొని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలిపారు. వీటితోపాటు ఈ పంట నమోదు వాటి ప్రాముఖ్యత , మొక్కజొన్న, రాగి పంటలలోఎరువుల యాజమాన్యం, తెగుళ్ళ, పురుగుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ విస్తరణ అధికారి లక్ష్మీనారాయణ, రైతు సేవా కేంద్ర సిబ్బంది గోవిందరాజులు, దిల్షాన్, రైతులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలు పాటించాలి-సీఐ రాజగోపాల్ నాయుడు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని స్థానిక ఒకటవ పట్టణ సీఐ రాజగోపాల్ నాయుడు సూచించారు. మంగళవారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్సు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. వీటి ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆయన తెలిపారు. రహదారి నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రమాదాలు జరిగి అనుకోని సంఘటనలు జరిగితే ఆయా కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. వాహనాల కండిషన్ చూసుకోవడంతో పాటు తప్పనిసరిగా రహదారి నియమ నిబంధనలు తెలుసుకొని వాహనాలను నడపాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు సైతం హెల్మెట్ ధరించాలన్నారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే నమోదు చేసే కేసులు, శిక్షల గురించి సీఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీధర్, కళావతి తోపాటు ఆటో డ్రైవర్లు, పోలీసులు పాల్గొన్నారు.

# ఐక్యంగా పనిచేసి హిందూపురాన్ని ప్రథమ స్థానంలో నిలుపుదాం..

**-పారిశుద్ధ్య నిర్వహణలో ప్రత్యేక చర్యలు**
**-ప్లాస్టిక్ నిషేధం కఠినంగా అమలు చేయాలి**
**-సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ ఇష్టంతో ఐక్యంగా పనిచేసి హిందూపురం పురపాలక సంఘాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని, దానికి అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుతో కలిసి మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ శానిటిషన్ కార్య దర్శులు, మెప్మా రిసోర్స్ పర్సన్ లతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, పట్టణ సుందరీకరణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని అందరూ ఐక్యంగా విజయవంతం చేసి ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా మెప్మా విభాగంలో విధులు నిర్వహిస్తున్న రిసోర్స్ పర్సన్లు వారి ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పించి తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించే విధంగా చూడాలన్నారు. దీనికి అవసరమైన సహాయ సహకారాలను మున్సిపల్ అధికారులతో పాటు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ కార్యదర్శులు అందిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలన్నారు. పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొంది చుకుని ముందుకు పోతున్నామన్నారు. ఇక అందరిని భయపెట్టే ప్లాస్టిక్ భూతాన్ని పూర్తిగా నిషేధించి, చట్టాన్ని కఠినంగా అమలు చేద్దామన్నారు. మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు తమ సచివాలయాల పరిధిలో మెప్మా రిసోర్స్ పర్సన్ లను సమన్వయం చేసుకుని పారిశు ద్ధాన్ని మెరుగుపరచాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపర చడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన ఐఇసి కార్యక్రమం అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసి ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలన్నారు. ట్రేడ్ లైసెన్స్ 100 శాతం వసూలు చేయాలని, ఇందులో ఏ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరించినా వేతనాల్లో కోత విధిస్తామన్నారు. నిర్వహించే విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి వ్యవస్థను పక్కదారి పట్టించడానికి ఎవరైనా ప్రయత్నం చేస్తే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పారిశుద్ధ్యన్ని మెరుగుపరచడానికి పురపాలక సంఘంలో ఉన్న నాలుగు డివిజన్లకు నలుగురు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. మొదటి డివిజన్ కు అసిస్టెంట్ ఇంజనీర్ శంకర్, రెండవ డివిజన్‌కు అసిస్టెంట్ ఇంజనీర్ జనార్ధన్, మూడవ డివిజన్‌కు ఆర్థిక శాఖ అధికారి శోభన్ రెడ్డి, నాలుగవ డివిజన్ కు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ లు పర్యవేక్షణ చేస్తారన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుని పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిర్దేశించిన విధుల్లో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, మున్సిపల్ అధికారులు, కార్యదర్శులు, మెప్మా కో ఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# శ్రీరామాలయ నిర్మాణానికి లక్షలు రూపాయలు విరాళం

ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని బిసలమానే పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామాలయ నిర్మాణానికి బి ఎం ప్రభాకర్ కుటుంబ సభ్యులు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. గ్రామంలో భజన మందిరం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు భజన మందిరానికి పక్కనే ఉన్న మరి కొంత స్థలాన్ని కొనుగోలు చేసి రామాలయ నిర్మాణానికి శ్రీకారం పెట్టారు. గ్రామస్తులు కమిటీగా ఏర్పడి దాతల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. అందులో భాగంగా బిసల మానేపల్లి గ్రామానికి చెందిన బి ఎం ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి తమ వంతుగా లక్ష రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటాచారి, అశ్వర్థ నారాయణ, వెంకటేశులు, నారాయణస్వామి, రంగప్ప తదితరులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసేందుకు దాతలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



# నేడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా రైతులకు డ్రిప్పులు, స్పింకర్లు పంపిణీ



ప్రజాభూమి ,రాప్తాడు:

గత ప్రభుత్వంలో రైతులకు ఎన్నడు డ్రిప్పులు, స్పింకర్లు పంపిణీ చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో నేడు డ్రిప్పులు, స్పింకర్లు పంపిణీ కార్యక్రమం జరుగుతున్నదని ఈ కార్యక్రమానికి రైతులు తెదేపా కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులను కార్యకర్తలను రైతులను మండల కన్వీనర్ పంపుకొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు కోరారు .

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677